4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



అంతరిక్షంలో సెంచరీ కొట్టేందుకు సిద్ధమైన ఇస్రో..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | బుధవారం 29 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 362/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## పర్యాటక పాలసీ తీసుకొచ్చి ఎకో టూరిజాన్ని...

# ప్రోత్సహిస్తాం..!!



రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్సీపీరియం పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.

### ప్రపంచస్థాయి ఎక్స్‌పీరియం పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

- ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు
- దీనిలో 25వేల జాతుల మొక్కలు ఉన్నాయి..
- 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు, చెట్లు
- ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు
- రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్ పీరియంను తీర్చిదిద్దారు
- 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు
- అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి
- మందిరాల దర్శనాల కోసం తమిళనాడు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం
- అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదు
- ఎకో టూరిజంపై ఇటీవలే అసెంబ్లీలో చర్చించాం
- ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్‌ను అభివృద్ధి చేస్తాం
- రాష్ట్రంలో మరిన్ని పర్యాటక క్షేత్రాలు రావాల్సి ఉంది
- వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది
- తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తాం
- త్వరలో విధివిధానాలు ఖరారుచేస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి

2లో



**శంకర్‌పల్లి:** రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్సీపీరియం పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు. దీనిలో 25వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు,

## ఏపీలో సైబర్ క్రైమ్...

# పెరిగింది..!

- ఏపీలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్
- ఇతర నేరాలు తగ్గి ఈ కేసులు పెరుగుతున్నాయి
- "సైబర్ క్రైమ్ అనేది దేశవ్యాప్తంగా జరుగుతున్న అంశం
- దీనిని ఎలా అదుపు చేయాలనేదానిపై ఆలోచన చేస్తున్నాం
- ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యం
- ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే డబ్బులు చెల్లించవద్దు
- సైబర్ క్రైమ్ నిరోధానికి ఏకైక మార్గం అవగాహనే..
- చిన్నపిల్లలపై, వృద్ధులపై లైంగిక దాడులు పెరుగుతున్నాయి
- ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు

2లో

**శ్రీకాకుళం:** ఏపీలో సైబర్ క్రైమ్ పెరిగిందని.. ఇతర నేరాలు తగ్గి ఈ కేసులు పెరుగుతున్నాయని డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "సైబర్ క్రైమ్ అనేది దేశవ్యాప్తంగా జరుగుతున్న అంశం. దీనిని ఎలా అదుపు చేయాలనేదానిపై ఆలోచన చేస్తున్నాం. ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ పెట్టాలని యోచిస్తున్నాం. నిపుణులను ఉపయోగించుకోవడం.. ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యం. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే డబ్బులు చెల్లించవద్దు. సైబర్ క్రైమ్ నిరోధానికి



ఏకైక మార్గం అవగాహనే. చిన్నపిల్లలపై, వృద్ధులపై లైంగిక దాడులు



## చంద్రబాబుపై కేసులు సీబీఐకి బదిలీ చేయాలన్న పిటిషన్ కొట్టివేసిన

# సుప్రీంకోర్టు

- ఇది పూర్తిస్థాయిలో తప్పుడు పిటిషన్ అని జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం
- పిటిషన్‌కు సంబంధించి ఒక్క మాట మాట్లాడినా భారీగా జరిమానా విధిస్తాం
- ఇలాంటి పిటిషన్లను కూడా మీరు వాదిస్తారా? అని ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం
- ఇలాంటి కేసుల్లో కూడా మీలాంటి సీనియర్లు హాజరవుతారని అసలు ఊహించలేదు
- ఒక్క మాట కూడా మాట్లాడొద్దంటూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది

**దిల్లీ:** ఏపీ సీఎం చంద్రబాబుపై ఉన్న సీఐడీ కేసులను సీబీఐకి బదిలీ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏడు కేసులు సీబీఐకి బదిలీ చేయాలంటూ హైకోర్టు న్యాయవాది బి.బాలయ్య ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఇది పూర్తిస్థాయిలో తప్పుడు పిటిషన్ అని జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషన్‌కు సంబంధించి ఒక్క మాట మాట్లాడినా భారీగా జరిమానా విధిస్తామని జస్టిస్ బేలా త్రివేది హెచ్చరించారు. బాలయ్య తరఫున వాదనలు వినిపించడానికి సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ సిద్ధమవగా.. ఇలాంటి పిటిషన్లను కూడా మీరు వాదిస్తారా? అని ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి కేసుల్లో కూడా మీలాంటి సీనియర్లు హాజరవుతారని అసలు ఊహించలేదని వ్యాఖ్యానించింది. ఒక్క మాట కూడా మాట్లాడొద్దంటూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.

## మాట తప్పడం ఇష్టం లేక...

ఏపీలో కూటమి ప్రభుత్వం అఖండ మెజార్టీతో అధికారంలోకి రావడానికి సూర్ సిక్స్ హామీలు కూడా ప్రధాన కారణం.

# వాస్తవాలు చెబుతున్నా..!!

### సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు..

**ఏపీని శ్రీలంక పరిస్థితికి గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చింది**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే.. ప్రజలకు ఇబ్బందులు తప్పవు**

- కేంద్రం ఇచ్చిన నిధులను సంక్షేమ పథకాలకు మళ్లించలేం..
- సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చడం ఏపీ ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది
- సామాజిక పెన్షన్లను రూ4వేలకు పెంచడంతో పాటు, అన్న క్యాంటీన్లు,
- ఉచిత గ్యాస్ సిలిండర్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేశాం
- సూపర్ సిక్స్ హామీలలో మిగిలిన తల్లికి వందనం,
- అన్నదాత సుఖీభవ అమలుకు ఆర్థిక వెసులుబాటు దొరకడం లేదు..
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- ఇటు చంద్రబాబు ప్రకటనపై వైసీపీ స్పందించింది
- హామీలు నెరవేర్చలేకపోతున్నానని చంద్రబాబు చెప్పేశారు
- అప్పులు, ఆర్థిక పరిస్థితి సాకుగా చూపి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎగ్గొట్టే ప్రయత్నం
- సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని అంబటి రాంబాబు డిమాండ్

2లో

ఏపీని శ్రీలంక పరిస్థితికి గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని సీఎం చద్రబాబు ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే.. ప్రజలకు ఇబ్బందులు తప్పవని ఆయన అన్నారు. అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం ఇచ్చిన నిధులను సంక్షేమ పథకాలకు మళ్లించలేమని తెలిపారు. మాట తప్పడం ఇష్టం లేక వాస్తవాలు చెబుతున్నానని, ప్రజలు అర్థం చేసుకోవాలని.. సూచించారు.



ఏపీలో కూటమి ప్రభుత్వం అఖండ మెజార్టీతో అధికారంలోకి రావడానికి సూర్ సిక్స్ హామీలు కూడా ప్రధాన కారణం. ప్రభుత్వంపై దాదాపు రూ. 9లక్షల కోట్ల అప్పుల భారం ఉండటంతో ఎన్నికల హామీలలో ముఖ్యమైన సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చడం ఏపీ ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సామాజిక



## మోదీ నోట 'కోల్డ్ ప్లే' మాట..

# కాన్సర్ట్ ఎకానమీకి ప్రధాని బూస్ట్


- విశ్వవ్యాప్తంగా యువతను ఉర్రూతలూగిస్తున్న బ్రిటీష్ రాక్ బ్యాండ్ 'కోల్డ్ ప్లే'..
- ఇప్పుడు భారత్‌లోనూ సందడి చేస్తోంది..
- ఇటీవల రెండు నగరాల్లో జరిగిన ఈ ఈవెంట్లకు యువత ఫిదా
- ఒడిశా పర్యటనలో ఉన్న ప్రధాని.. తన ప్రసంగంలో 'కోల్డ్ ప్లే' ప్రదర్శనలను ప్రస్తావించారు
- కాన్సర్ట్ ఎకానమీకి మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలి

ప్రఖ్యాత మ్యూజిక్ బ్యాండ్ 'కోల్డ్ ప్లే' ప్రదర్శనల గురించి ప్రస్తావించారు ప్రధాని మోదీ. కాన్సర్ట్ ఎకానమీకి బూస్ట్ ఇచ్చే దిశగా మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలన్నారు.

2లో

# మాట తప్పడం ఇష్టం లేక వాస్తవాలు చెబుతున్నా..!!

**(మొదటిపేజి తరువాయి)** పెన్షన్‌లను రూ4వేలకు పెంచడంతో పాటు, అన్న క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేశారు. అయితే సూపర్ సిక్స్ హామీలలో మిగిలిన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలుకు ఆర్థిక వెసులుబాటు దొరకడం లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై నీతి ఆయోగ్ విడుదల చేసిన రిపోర్ట్‌ని సీఎం చంద్రబాబు ప్రజలకు వివరించారు. ఏపీని శ్రీలంక పరిస్థితికి గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని సీఎం చద్రబాబు ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే.. ప్రజలకు ఇబ్బందులు తప్పవని ఆయన అన్నారు. అమరావతి, పోలవరం, స్టీల్



ప్లాంట్ కోసం కేంద్రం ఇచ్చిన నిధులను సంక్షేమ పథకాలకు మళ్లించలేమని తెలిపారు. ఆర్థిక వెసులుబాటు దొరకగానే తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకాలు ఇస్తామని.. మాట తప్పడం ఇష్టం లేక వాస్తవాలు చెబుతున్నానని ప్రజలు అర్థం చేసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఇటు చంద్రబాబు ప్రకటనపై వైసీపీ స్పందించింది. హామీలు నెరవేర్చలేకపోతున్నానని చంద్రబాబు చెప్పేశారని.. అప్పులు, ఆర్థిక పరిస్థితి సాకుగా చూపి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎగ్గొట్టే ప్రయత్నంచేస్తున్నారని మాజీ మంత్రి అంబటి విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు.

## మోదీ నోట 'కోల్డ్ ప్లే' మాట..

# కాన్సర్ట్ ఎకానమీకి ప్రధాని బూస్ట్

**విశ్వవ్యాప్తంగా యువతను ఉర్రూతలూగిస్తున్న బ్రిటీష్ రాక్ బ్యాండ్ 'కోల్డ్ ప్లే'..**

**ఇప్పుడు భారత్‌లోనూ సందడి చేస్తోంది.. ఇటీవల రెండు నగరాల్లో జరిగిన ఈ ఈవెంట్లకు యువత ఫిదా**

**ఒడిశా పర్యటనలో ఉన్న ప్రధాని.. తన ప్రసంగంలో 'కోల్డ్ ప్లే' ప్రదర్శనలను ప్రస్తావించారు**

**కాన్సర్ట్ ఎకానమీకి మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలి**

**భువనేశ్వర్:** విశ్వవ్యాప్తంగా యువతను ఉర్రూతలూగిస్తున్న బ్రిటీష్ రాక్ బ్యాండ్ 'కోల్డ్ ప్లే'.. ఇప్పుడు భారత్‌లోనూ సందడి చేస్తోంది. ఇటీవల రెండు నగరాల్లో జరిగిన ఈ ఈవెంట్లకు



యువత ఫిదా అయ్యారు. ఈ క్రమంలోనే తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా దీని గురించి మాట్లాడటం ఆసక్తికరంగా మారింది. ఒడిశా పర్యటనలో ఉన్న ప్రధాని.. తన ప్రసంగంలో 'కోల్డ్ ప్లే' ప్రదర్శనలను ప్రస్తావించారు. కాన్సర్ట్ ఎకానమీకి బూస్ట్ ఇచ్చే దిశగా ఆలోచన చేయాలన్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో రెండు రోజుల పాటు జరిగే ఉత్కర్ష ఒడిశా సదస్సుకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ముంబయి, అహ్మదాబాద్‌లో నిర్వహించిన కోల్డ్‌ప్లే కాన్సర్ట్ అద్భుత చిత్రాలను మీరు వీక్షించే ఉంటారు. ఇలాంటి లైవ్ కాన్సర్ట్‌లకు మన దేశంలో మంచి స్కోప్ ఉందని చెప్పేందుకు ఆ షోలు నిదర్శనం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెద్ద పెద్ద కళాకారులు.. ఇప్పుడు భారత్‌వైపు ఆకర్షితులవుతున్నారు" అని మోదీ వ్యాఖ్యానించారు. "గత 10ఏళ్లుగా లైవ్ ఈవెంట్లు, కాన్సర్ట్‌ల ట్రెండ్ పెరుగుతోంది. దేశంలో కాన్సర్ట్ ఎకానమీ రంగం రోజురోజుకీ వృద్ధి చెందుతోంది. సంగీతం, నృత్యం, కథలకు సంబంధించి మనది ఘనమైన వారసత్వం. ఇలాంటి దేశంలో కాన్సర్ట్‌లకు విశేష ఆదరణ లభిస్తుంది. ఇందుకు తగ్గ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు రంగాలు దృష్టి సారించాలి. కాన్సర్ట్ ఎకానమీకి మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలి" అని ప్రధాని సూచించారు. 'మ్యూజిక్ ఆఫ్ ది స్పియర్స్ వరల్డ్ టూర్'లో భాగంగా కోల్డ్ ప్లే బ్యాండ్ భారత్‌లో ఐదు కాన్సర్ట్‌లను నిర్వహించింది. వీటికి విపరీతమైన క్రేజ్ లభించింది. ముంబయి, అహ్మదాబాద్‌లో ఇచ్చిన ఈ ప్రదర్శనలకు బాలీవుడ్, క్రీడా ప్రముఖులు హాజరై సందడి చేశారు.

# ఏపీలో సైబర్ క్రైమ్ పెరిగింది

**(మొదటిపేజి తరువాయి)** పెరుగుతున్నాయి. ఇది సభ్య సమాజం సిగ్గుపడా ల్సిన విషయం" అని ఆయన పేర్కొన్నా రు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు ఐదుగురు క్యాబినెట్ మంత్రులతో కూడి న కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింద న్నారు. ఈగల్ సంస్థను ఏర్పాటు చేసి గంజాయికి అడ్డుకట్ట వేస్తున్నట్టు వివరించారు. గంజాయి ఎక్కడ పట్టుబడినా వాటి మూలాలు ఉత్తరాంధ్రలోనే ఉంటున్నాయని తెలిపారు. అనకాపల్లి జిల్లా పరవాడలో బుధవారం 37వేల కిలోల గంజాయిని దగ్ధం చేయనున్నట్టు వివరించారు. పోలీసులు ఇటీవల సంకల్పం పేరిట మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించి కళాశా లల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. నేరాల నియంత్రణలో టెక్నాలజీని మరింతగా వినియోగించుకునేలా మార్చి ఒకటి నాటికి లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు లక్ష్యంగా దృష్టి సారించామన్నారు. సీసీ కెమెరాలను దాతల, ప్రజల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎక్కడ, ఎటువంటి క్రైమ్ జరిగిన ఏదో ఒక కెమెరాలో రికార్డు కావాలనేదే తమ ప్రయత్నమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల స్పాట్లను గుర్తించడం జరిగిందని, రెండు లక్షల సీసీ కెమెరాలను ఆ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోలీసులు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందజేయాలని చెప్పారు. రాష్ట్ర మొత్తంగా చూసుకుంటే క్రైమ్ రేట్ తగ్గడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. దేశంలో మావోయిస్టుల ఏరివేత కొనసాగుతోందని వారు ఆంధ్రప్రదేశ్ వైపు వచ్చే అవకాశం లేదన్నారు. మావోయిస్టుల ఏరివేతను అడ్డుకునేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తుందని వివరించారు.

# కాంగ్రెస్ పార్టీకి మరో షాక్..

**ఆప్‌కే ఆ కీలక మైనార్టీ నేత మద్దతు..!**

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఎన్నికల ప్రచారంలో పైచేయి సాధించేందుకు అధికార ఆప్, బీజేపీల మధ్య గట్టి పోటీ నెలకొంటోంది. ఇప్పటికే ఇండియా కూటమిలోని పలు భాగస్వామ్యపక్షాలు కాంగ్రెస్ పార్టీని కాదని ఆప్‌కు మద్దతు ప్రకటించాయి. దీంతో ఢిల్లీ ఎన్నికల్లో పోటీ ఆప్ వర్సస్ బీజేపీగా మారుతోంది.**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు సమీపిస్తున్న వేళ.. కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాల మద్దతు సమకూర్చుకోలేకపోతోంది. ఇప్పటికే ఇండియా కూటమిలో భాగస్వామ్యపక్షాలైన సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ వర్గం సహా మరికొన్ని ఇండి కూటమి పార్టీలు కాంగ్రెస్‌ను కాదని ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ప్రకటించాయి. ఇప్పుడు ముస్లిం ఓటర్లలో పట్టున్న 'ఆలిండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్' అధినేత మౌలానా బద్రుద్దీన్ అజ్మల్ కూడా



కాంగ్రెస్‌ను కాదని ఆప్ వైపు నిలిచారు. లౌకికవాదుల ఓట్లు చీలకుండా చూడాలని, ఈ క్రమంలో ముస్లిం ఓటర్లంతా కేజ్రీవాల్‌కే ఓటేసి గెలిపించాలని అజ్మల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో సందేశాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పటికే మిత్రపక్షాల్లో ఒక్కొక్క పార్టీ కాంగ్రెస్‌ను కాదని ఆప్‌కు మద్దతు ప్రకటిస్తుండగా.. మైనారిటీ ఓట్లపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు అజ్మల్ ప్రకటన మరొక శరాఘాతంగా మారింది. దేశంలో పరిస్థితులు అత్యంత సమస్యాత్మకంగా ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో సెక్యులర్ ఓట్లను విభజించవద్దని అజ్మల్ వారించారు.

**ద్విముఖ పోరుగా మార్చే వ్యూహం!...** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీల్లో భారతీయ జనతా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ కూడా ఉంది. పూర్తిగా పట్టణ ప్రాంత ఓటర్లు ఢిల్లీలో ఒకప్పుడు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతుతో దేశవ్యాప్తంగా కొంత పుంజుకున్న కాంగ్రెస్.. ఆ తర్వాత హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనైనా గెలుపొంది, తన పూర్వవైభవాన్ని చాటుకోవాలని తహతహలాడింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి వ్యతిరేకంగా బరిలోకి దిగి గెలుపు కోసం శ్రమిస్తోంది. కాంగ్రెస్ ప్రయత్నాలతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ముక్కోణపు పోటీగా మారాయి. ముస్లిం మైనారిటీలు, దళిత వర్గాల్లో పట్టున్న కాంగ్రెస్ పార్టీ.. ఆ వర్గాలు ఎక్కువ సంఖ్యలో నివసించే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అయితే ఇది పరోక్షంగా భారతీయ జనతా పార్టీకి కలిసొచ్చే అంశంగా మారింది. ముస్లిం మైనారిటీ, దళిత ఓట్లను కాంగ్రెస్ పార్టీ చీల్చితే.. మిగతా ఓట్లలో మెజారిటీ ఓట్లను బీజేపీ కైవసం చేసుకోవడం సులభతరమవుతుంది. ఒకవేళ ఈ వర్గాలు ఆమ్ ఆద్మీ పార్టీ వెంట నిలిస్తే.. బీజేపీ గెలుపు కష్టతరమవుతుంది. ఈ పరిస్థితిని గ్రహించిన ఇండి-కూటమి పార్టీలు.. కాంగ్రెస్ ప్రయత్నాలను బహిరంగంగా విమర్శించకపోయినా.. తమ మద్దతు కేజ్రీవాల్‌కు ప్రకటించి ముక్కోణపు పోటీని కాస్తా ద్విముఖ పోరుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి. తద్వారా ఆప్ విజయావకాశాలను దెబ్బతీయకుండా కాపాడాలని చూస్తున్నాయి. అస్సాం నేత బద్రుద్దీన్ అజ్మల్ ప్రకటన ఈ కోవలోనిదేనని అర్థమవుతోంది.

**ముస్లిం ఇలాఖాలో మజ్లిస్ పార్టీ..** ముస్లిం సమాజంలో పాపులారిటీ ఉన్న ఆలిండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అడుగుపెట్టి తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించారు. వారిలో సీఏఏ వ్యతిరేక అల్లర్ల కేసు నిందితుడు షిఫా ఉర్ రెహమాన్‌ను ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ఓఖ్లా నియోజకవర్గం నుంచి బరిలోకి దించారు. పౌరసత్వ (సవరణ) బిల్లుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన జరిగిన షహీన్‌బాగ్ ఈ నియోజకవర్గం పరిధిలోనే ఉంది. ఇక్కడ ముస్లిం జనాభా పెద్ద సంఖ్యలో నివసిస్తోంది. మరోవైపు నార్త్ ఈస్ట్ ఢిల్లీలో ముస్తాఫాబాద్ నుంచి ఆప్ మాజీ కౌన్సిలర్ తాహిర్ హుస్సేన్‌కు ఎంఐఎం టికెట్ ఇచ్చింది. ఢిల్లీ అల్లర్ల కేసులో తాహిర్ హుస్సేన్ నిందితుడు. ఐబీ అధికారి అంకిత్ శర్మ హత్య కేసులో జైల్లో ఉన్న ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వీలుకల్పిస్తూ.. కోర్టు 12 గంటల కస్టడీ పెరోల్ మంజూరుచేసింది. జైల్లో ఉన్న షిఫా ఉర్ రెహమాన్ తరఫున ఆయన భార్య నూరీన్ ఫాతిమా ప్రచారం చేస్తుండగా.. తాహిర్ హుస్సేన్ తరఫున షమా అంజుమ్ కూడా ప్రచారం చేస్తోంది. తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అసదుద్దీన్ ఓవైసీ కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తన సహజశైలిలో రెచ్చగొట్టే ప్రసంగాలతో ముస్లిం ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. జైల్లో ఉన్న నేతల తరఫున ఆడవాళ్లు చేస్తున్న ప్రచారం సెంటిమెంటును రాజేస్తోంది. మొత్తంగా ఈ రెండు ముస్లిం మెజారిటీ నియోజకవర్గాల్లో మజ్లిస్ పార్టీ ప్రచారంలో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. దీంతో ఈ AIMIM పోటీలో ఉన్నచోట ఆ పార్టీకి, లేనిచోట ఆమ్ ఆద్మీ పార్టీకి అన్న చందంగా ముస్లిం ఓటర్ల మనోగతం మారిందని కొందరు రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే ఢిల్లీలో గెలుపు ఎలాగూ సాధ్యం కాదని గ్రహించిందో.. మరే కారణమో.. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో జోరు తగ్గించింది. తద్వారా ఎన్నికల్లో ముక్కోణపు పోటీ పరిస్థితిని నివారించి బీజేపీ విజయావకాశాలను దెబ్బతీయాలని చూస్తున్నట్టుగా అర్థమవుతోంది.

**ఢిల్లీలో ఎస్పీ, టీఎంసీ ప్రచారం..** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు మద్దతు ప్రకటించిన సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అర్వింద్ కేజ్రీవాల్‌తో కలిసి జనవరి 30న ఢిల్లీలో ఉమ్మడి రోడ్‌షో నిర్వహించనున్నారు రితాల నియోజకవర్గంలో వారి రోడ్ షో జరుగుతుందని తెలుస్తోంది. ఎస్పీకి చెందిన పలువురు ఎంపీలు కూడా ఆప్ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ శతృఘ్న సిన్హా ఢిల్లీలో ఆప్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. జనవరి 31న శతృఘ్న సిన్హా ప్రచారం చేస్తారని ఆప్ వర్గాలు తెలిపా యి. కాగా ఢిల్లీ అసెంబ్లీని 70 స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో ఎన్నికల నిర్వహిం చనున్నారు. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2020 ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం 70 స్థానాల్లో 62లో ఆప్ గెలుపొందగా.. 8 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది.

# పర్యాటక పాలసీ తీసుకొచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం

**(మొదటిపేజి తరువాయి)** చెట్లు ఉన్నాయి. ఎక్స్ పీరియం పార్కులో రూ.లక్ష నుంచి రూ.3.5కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు. రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్ పీరియంను తీర్చిదిద్దారు. దీనిలో వివిధ ఆకృతుల్లో రాక్ గార్డెన్‌ను సిద్ధం చేశారు. 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. రూ.150 కోట్ల విలువైన మొక్కలు, చెట్లు, వృక్షాలు కలిగిన ఏకైక పర్యాటక ప్రాంతంగా ఇది నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. "అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి.



మందిరాల దర్శనాల కోసం తమిళనాడు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం. అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదు. ఎకో టూరిజంపై ఇటీవలే అసెంబ్లీలో చర్చించాం. పర్యాటక పాలసీ తీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం. ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో మరిన్ని పర్యాటక క్షేత్రాలు రావాల్సి ఉంది. వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తెలంగాణను ప్రకృతివనంగా మార్చాల్సి ఉంది. తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తాం. త్వరలో విధివిధానాలు ఖరారుచేస్తాం" అని సీఎం అన్నారు.

## అంతరిక్షంలో సెంచరీ కొట్టేందుకు

# సిద్ధమైన ఇస్రో..

### 29న నింగిలోకి GSLV-F15

**భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అనేక విజయాలు సాధిస్తోంది. ఇప్పుడు ఇస్రో సరికొత్త రికార్డు బద్దలు కొట్టే దిశగా అడుగులు వేసింది. అంటే ఇస్రో తన 100వ రాకెట్‌ను ప్రయోగించే పనిలో పడింది. ఇది ఇస్రోకు కొత్త రికార్డుగా పరిగణిస్తోంది. ఈ రాకెట్ ప్రయోగం విజయవంతమైతే ..**

గ్రౌండ్‌లో కాదు.. అంతరిక్షంలో సెంచరీకొట్టేందుకు సిద్ధమయింది భారత అంతరిక్ష పరిశోధన సంస్థ. ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్‌లో



మరో కీలక ప్రయోగానికి సమయం ఆసన్నమయింది. శ్రీహరికోటలోని షార్ నుంచి తన వందో ప్రయోగమైన GSLV-F15 రాకెట్‌ను రేపు నింగిలోకి పంపనుంది ఇస్రో. దేశీయంగా రూపొందించిన ఈ క్రయోజనిక్ రాకెట్ ద్వారా..NVS-02 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపనుంది. దీనికి సంబంధించిన కౌంట్‌డౌన్ ఈ తెల్లవారుజామున 2 గంటల 53 నిమిషాలకు ప్రారంభమయంది. 27 గంటలపాటు ఈ కౌంట్‌డౌన్ కొనసాగనుంది. రేపు ఉదయం 6 గంటల 23 నిమిషాలకు షార్‌లోని రెండో ల్యాంచ్‌ఫ్యాడ్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. గ్రౌండ్‌లో కాదు.. అంతరిక్షంలో సెంచరీకొట్టేందుకు సిద్ధమయింది భారత అంతరిక్ష పరిశోధన సంస్థ. ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్‌లో మరో కీలక ప్రయోగానికి సమయం ఆసన్నమయింది. శ్రీహరికోటలోని షార్ నుంచి తన వందో ప్రయోగమైన GSLV-F15 రాకెట్‌ను రేపు నింగిలోకి పంపనుంది ఇస్రో. దేశీయంగా రూపొందించిన ఈ క్రయోజనిక్ రాకెట్ ద్వారా..NVS-02 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపనుంది. దీనికి సంబంధించిన కౌంట్‌డౌన్ ఈ తెల్లవారుజామున 2 గంటల 53 నిమిషాలకు ప్రారంభమయంది. 27 గంటలపాటు ఈ కౌంట్‌డౌన్ కొనసాగనుంది. రేపు ఉదయం 6 గంటల 23 నిమిషాలకు షార్‌లోని రెండో ల్యాంచ్‌ఫ్యాడ్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. GSLV-F 15 రాకెట్ జీఎస్ఎల్వీ సిరీస్‌లో 17వది. దేశీయ క్రయోజెనిక్ స్టేజ్ ఉన్న 11వ రాకెట్. ఈ ప్రయోగం ద్వారా NVS-02 ఉపగ్రహాన్ని జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెడతారు. దీని ద్వారా దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానున్నది. ఈ ఉపగ్రహం సెకండ్ జెనరేషన్ శాటిలైట్ కాగా.. ఎన్వీఎస్-01 ఉపగ్రహాన్ని 29 మే 2023న ఇస్రో నింగిలోకి పంపింది. ఈ ఎన్వీఎస్-02 ఉపగ్రహం ఈ సిరీస్‌లో రెండో ఉపగ్రహం. ఇందులో ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్‌లలో నావిగేషన్ పేలోడ్లతో పాటు సీబ్యాండ్ రేజింగ్ పేలోడ్స్ ఉంటాయి. GSLV-F15 రాకెట్ జీఎస్ఎల్వీ సిరీస్‌లో 17వది. దేశీయ క్రయోజెనిక్ స్టేజ్ ఉన్న 11వ రాకెట్. ఈ ప్రయోగం ద్వారా NVS-02 ఉపగ్రహాన్ని జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెడతారు. దీని ద్వారా దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానున్నది. ఈ ఉపగ్రహం సెకండ్ జెనరేషన్ శాటిలైట్ కాగా.. ఎన్వీఎస్-01 ఉపగ్రహాన్ని 29 మే 2023న ఇస్రో నింగిలోకి పంపింది. ఈ ఎన్వీఎస్-02 ఉపగ్రహం ఈ సిరీస్‌లో రెండో ఉపగ్రహం. ఇందులో ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్‌లలో నావిగేషన్ పేలోడ్లతో పాటు సీబ్యాండ్ రేజింగ్ పేలోడ్స్ ఉంటాయి. నావిక్ అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. అమెరికాకు చెందిన జీపీఎస్‌కు ఇది ప్రత్యామ్నాయం. భారత భూభాగం నుంచి దాదాపు 1500 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో వినియోగదారులకు ఖచ్చితమైన స్థానం, వేగం, సమయం సేవలను అందించడం దీని ఉద్దేశం. కొత్త శాటిలైట్‌తో దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానున్నది. ఈ ఉపగ్రహాన్ని బెంగళూరులోని శాటిలైట్ సెంటర్‌లో రూపొందించగా.. ఇతర శాటిలైట్ సెంటర్లు సహకారం అందించాయి. నావిక్ అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. అమెరికాకు చెందిన జీపీఎస్‌కు ఇది ప్రత్యామ్నాయం. భారత భూభాగం నుంచి దాదాపు 1500 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో వినియోగదారులకు ఖచ్చితమైన స్థానం, వేగం, సమయం సేవలను అందించడం దీని ఉద్దేశం. కొత్త శాటిలైట్‌తో దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానున్నది. ఈ ఉపగ్రహాన్ని బెంగళూరులోని శాటిలైట్ సెంటర్‌లో రూపొందించగా.. ఇతర శాటిలైట్ సెంటర్లు సహకారం అందించాయి. కీలక ప్రయోగం నేపథ్యంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్. శ్రీహరికోట నుండి వందో ప్రయోగం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు వి.నారాయణన్. రేపు ఆర్బిట్‌లోని శాటిలైట్‌ను లాంచ్ చేస్తామని వివరించారు. కీలక ప్రయోగం నేపథ్యంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్. శ్రీహరికోట నుండి వందో ప్రయోగం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు వి.నారాయణన్. రేపు ఆర్బిట్‌లోని శాటిలైట్‌ను లాంచ్ చేస్తామని వివరించారు. రాకెట్ ప్రయోగాలతో ఇస్రో ఇప్పటికే ఎన్నో ఘనతలను సాధించగా.. ఇప్పుడు సరికొత్త రికార్డు సృష్టించబోతోంది. ఇస్రో తన 100వ రాకెట్‌ను ప్రయోగించి విజయాన్ని తన ఖాతాలో వేసుకోనుంది. ఇస్రో ఈ రాకెట్‌కి జీఎస్ఎల్వీ ఎఫ్15 అని పేరు పెట్టింది. ఈ రాకెట్ రెండు NVS-02 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపనుంది. రాకెట్ ప్రయోగాలతో ఇస్రో ఇప్పటికే ఎన్నో ఘనతలను సాధించగా.. ఇప్పుడు సరికొత్త రికార్డు సృష్టించబోతోంది. ఇస్రో తన 100వ రాకెట్‌ను ప్రయోగించి విజయాన్ని తన ఖాతాలో వేసుకోనుంది. ఇస్రో ఈ రాకెట్‌కి జీఎస్ఎల్వీ ఎఫ్15 అని పేరు పెట్టింది. ఈ రాకెట్ రెండు %చీఎూ%-02 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపనుంది.

## ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ కాలాన్ని క్రమబద్ధీకరిస్తూ

# ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

**అమరావతి:** విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు (ఏబీవీ) సస్పెన్షన్ కాలాన్ని ఏపీ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. గతంలో జగన్ ప్రభుత్వం రెండు సార్లు ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. మొదటి దఫా 2020 ఫిబ్రవరి నుంచి 2022 ఫిబ్రవరి 7 వరకు.. రెండోసారి 2022 జూన్ 28 నుంచి 2024 మే 30 వరకు సస్పెన్షన్ విధించింది. తాజాగా ఆ కాలాన్ని విధులు నిర్వహించినట్లుగా క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్ కాలంలో ఏబీవీకి ఇవ్వాల్సిన మొత్తం వేతనం, అలవెన్సులు చెల్లించాలని స్పష్టం చేసింది. సస్పెన్షన్ వేటు పడకపోతే ఎంతమొత్తం ఇవ్వాలో ఆ మేరకు చెల్లించాలని ఆదేశించింది. ఏబీవీపై నమోదు చేసిన అభియోగాలను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్న విషయం తెలిసిందే.

# గాజుల పల్లెలో ఉచిత వైద్య శిబిరం

**మహానంది జనవరి 28సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని గాజులపల్లె గ్రామంలోని సినిమా హాల్ సెంటర్ వద్ద గ్రామ వైద్యులు పాములేటి ఆధ్వర్యంలో శాంతిరాం మెడికల్



కాలేజ్,ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం వారు మాట్లాడు తూ.. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా పేదలకు ఉచితంగా వైద్యం అందజేశారని తెలిపారు. అవసరమైన రోగులకు రక్త పరీక్షలు,షుగర్, బిపి ,గర్భిణీ స్త్రీలకు, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు.గ్రామ వైద్యులు పాములేటి మాట్లాడుతూ..ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అనంతరం సీజనల్ వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వైద్యులు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో శాంతిరాం ఆస్పత్రి డాక్టర్లు వి.కళ్యాణ్ బాబు, స్వరూప,తేజ నాయక్, హనీషా రెడ్డి, పూజారాణి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, బి. కిషోర్ బాబు, వై.వి రమణ, వైద్య సిబ్బంది సుబ్రహ్మణ్యం, నిర్మల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నిట్టూరు చిక్కేపల్లిలో
# ఉచిత కంటి పరీక్షలు




**యాడికి జనవరి 28సూర్య న్యూస్** మండల పరిధిలోని యన్ చిక్కేపల్లి గ్రామం లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వనివారణ కార్యక్రమం లో భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు 38మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 4గురిని కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు.ఈ కార్యక్రమం లో 104 డి ఇ ఓ శ్రీ ఏ అనిల్ యం పి హెచ్ ఏ లు మద్దిలేటి, బీ .సరస్వతీ ,ఆశా కార్య కర్త ఏ.రమాదేవితదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీపార్టీ బలోపేతానికి పునాదులు
# పార్టీ కార్యకర్తలే..

**వైసిపి పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప**

**ఎమ్మిగనూరు టౌన్ జనవరి 28సూర్య న్యూస్ :** వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతానికి పునాదులు పార్టీ కార్యకర్తలే పునాదులు అని ఎమ్మిగనూరు పట్టణ వైసీపీ నూతన



అధ్యక్షులు, 1వ వార్డు కౌన్సిలర్ కామార్తి నాగేశప్పపేర్కొన్నారు.పట్టణ వైసీపీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కామార్తి నాగేశప్ప పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తూ మంగళవారం పట్టణం లోని స్థానిక 24వ వార్డు వైసీపీ ఇంచార్జి రుద్రాక్షలు బజారి,24వ వార్డు కౌన్సిలర్ రుద్రాక్షల రామాంజనమ్మ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్డు వైసీపీ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం నకు ముఖ్య అతిథులుగా పట్టణ వైసీపీ నూతన అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్,చేనేత జిల్లా అధ్యక్షులు,6వ వార్డు కౌన్సిలర్ శివ ప్రసాద్, జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ యు కె రాజు పాల్గొని పార్టీ బలోపేతం దిశగా వార్డు కార్యకర్తలతో చర్చించారు.ఈ సందర్భంగా పట్టణ వైసీపీ నూతన అధ్యక్షులు కామార్తి నాగేశప్ప ముందుగా ఎమ్మిగనూరు పట్టణ వైసీపీ నూతన అధ్యక్షులుగా ఎన్నిక చేసిన నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి బుట్టా రేణుకకు, సహకరించిన మాజీ ఎమ్మెల్యే కె. చెన్నకేశవ రెడ్డి కి, తనయుడు నియోజకవర్గ సీనియర్ నాయకులు కె. జగన్మోహన్ రెడ్డి కి, రాష్ట్ర వైసీపీ వీరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షులు వై. రుద్రగౌడ్ కు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతానికి పునాదులు పార్టీ కార్యకర్తలే పునాదులు అని, అందుకే ఈ చక్కటి ఆత్మీయ సమావేశం ద్వారా ప్రతి వార్డు లోని కార్యకర్తలను, సీనియర్ నాయకులను కలుస్తూ వారిచ్చిన అమూల్యమైన సూచనలు, సలహాలతో మన ఎమ్మిగనూరు పట్టణంలో వైసీపీ పార్టీని బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని రావచ్చని, అవి మన పరిధిలో ఉన్నంత వరకు మనమే పరిష్కారం చేసేందుకు ప్రయత్నం చేద్దామని తెలిపారు. అలాగే మనకు కానీ పక్షం లో నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి బుట్టా రేణుక కు, పార్టీ అధిష్టానానికి తీసుకొని పోయి పరిష్కారం చేసేందుకు ప్రయత్నం చేద్దామని తెలిపారు. కనుక వార్డులోని ప్రతి కార్యకర్తలు , నాయకులు వైసీపీ పార్టీ బలోపేతం చేసేందుకు తమ వంతుగా కంకణ బద్దులై, సహాయ, సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్లప్పుడు ప్రతి కార్యకర్తకు, నాయకులకు అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమం లో వార్డు వైసీపీ సీనియర్ నాయకులు రవిచంద్ర,బాల్ రెడ్డి, వైసీపీ కార్యకర్తలు నిత్యానంద, చాంద్ భాష, రమేష్, యోగి, శేఖర్, చిన్న సుంకన్న, గిరి, వెంకటేష్, నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే వేసవిలోనీటి కొరత ఉండకూడదు

**అధికారులను అదేశించిన ఎంపిడిఓ సాల్మన్**

**సంజామల జనవరి 28సూర్య న్యూస్ :** సంజామల మండల ఆఫీస్ లో మంగళవారం మండల ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది




ఈ సమావేశానికి అన్నిశాఖల అధికారులు మండల ప్రజా ప్రతినిధులు అందరు హాజరయ్యారు మండలములో ని అన్ని గ్రామాల సమస్యల గురించి చర్చించడము జరిగింది ఎంపిడిఓ సాల్మన్ మాట్లాడుతూ మండలములోని ప్రతీ గ్రామములో నీటి సమస్య రోడ్లు ఆరోగ్య ము మరి ఏ ఇతర సమస్యలు వచ్చిన అధికారులు వెంటనే స్పందించాలి అని చెప్పడము జరిగింది ఈ సమావేశానికి హాజరైనవారు హౌసింగ్ ఏ ఇ బాలచంద్రుడు ఈవో ఆర్డీ రాధికా రెడ్డి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విధిగా హెల్మెట్ ధరించండి

### హెల్మెట్ ధరించండి.సురక్షితంగా గమ్యంచేరండి..హెల్మెట్ భారం కాదు అది మన బాధ్యత

### హెల్మెట్ ధారణ అవగాహన బైక్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు బ్యూరో జనవరి 28 సూర్య న్యూస్:** వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ విధిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో ఏలూరులో చేపట్టిన బైక్ ర్యాలీని స్థానిక పోలీస్ పెట్రోల్ బంకు వద్ద జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి)తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. శ్రద్ధ వహించండి అనే నినాధంతో రోడ్డు భద్రతపై నెలరోజులపాటు ప్రతిరోజు వివిధ రూపాల్లో అవగాహన కలిగించే అంశాలపై రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతినెలా జిల్లాస్థాయిలో రోడ్డుభద్రతపై సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో ఏడాది కాలంలో 595 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 290 మంది మరణానికి గురయ్యారని, మరో 628 మంది క్షతగాత్రుల య్యారన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా ద్విచక్ర వాహనచోధకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా రోడ్డు భద్రత నిబంధనల మేరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. హెల్మెట్ ధరించని వారిపై అపరాధరుసుం విధించబడుతుందని ఆయా పరిస్థితులను బట్టి వారికి 3 నెలల పాటు డ్రైవింగ్ లైసెన్సులు కూడా రద్దుచేయడం



జరుగుతుందన్నారు. హెల్మెట్ ధరించాల్సిన అవసరం, ధరించకుండా సంభవించే దుష్ప్రభావాలపై వాహనచోధకుల్లో అవవగాన కలిగించడం జరుగుతుందన్నారు. మొదటిసారిగా వెయ్యిరూపాయలు జరిమాన కలెక్టరేట్ తోపాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ద్విచక్రవాహనం కలిగిన ప్రతి ఉద్యోగి హెల్మెట్ ధరించి కార్యాలయాలకు హాజరు కావాలని ఇప్పటికే ఆదేశించామన్నారు.ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాప్రాయం నుంచి బయటపడ వచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలతో మరణాలు సంభవిస్తున్నట్లు గణంకాలు తెలుపుతున్నా యని దీనిని దృష్టిలో ఉంచుకొని వాహనచోధకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. ప్రస్తుతం వాహనాల సంఖ్య పెరిగి ట్రాఫిక్ రద్దీ ఎక్కువకావడంతో రోడ్డు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని ఈ దృష్ట్యా ప్రజల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మొదటి సారిగా అపరాధరుసుం విధించాలని తదుపరి అదే తప్పుచేస్తే వారి లైసెన్సు అధికారులు రద్దుచేస్తారన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.ఈ ర్యాలీలో నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్. పెదబాబు, ఇన్ చార్జి ఉప రవాణా కమీషనరు కె.ఎస్.ఎం.వి. కృష్ణారావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, డిఎంహెచ్ఓ డా. మాలిని, అధనపు డిఎంహెచ్ఓ డా. నాగేశ్వరరావు, పలువురు పోలీస్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ల అభివృద్దే లక్ష్యంగా....
# కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

**బోడ అనీష్ కుమార్**

**ఏలూరు బ్యూరో/చింతలపూడి జనవరి 28 సూర్య న్యూస్:-** చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో చింతలపూడి నియోజకవర్గ



శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ చొరవతో ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులకు వచ్చిన బల్లలు, కుర్చీలు, ఆట వస్తువులను చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం నారా చంద్రబాబునాయుడు తపన పడుతున్నారని, చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్ని శాఖల్లో అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ తనదైన మార్క్ చూపిస్తున్నారన్నారు. అంగన్వాడీ టీచర్లు హెల్పర్లపై వేధింపులే లక్ష్యంగా గత ప్రభుత్వం పనిచేస్తే, ప్రస్తుత ఉమ్మడి కూటమి ప్రభుత్వం అంగన్వాడి ల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రతి అంగన్వాడి కేంద్రంలో గ్రీనరీ ఏర్పాటు చేయడం జరిగిందనీ, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఉమ్మడి కుటుంబం ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంతో సంతోషిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ హెప్సిబా, టిడిపి నాయకులు కొక్కిరిగడ్డ బాబ్జి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బోడ స్వాతి, అంగన్వాడి హెల్పర్ కమల, బత్తుల మల్లేష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు

**ఎమ్మిగనూరు టౌన్ జనవరి 28సూర్య న్యూస్** పట్టణం లోని స్థానిక శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కెరీర్ గైడెన్స్ సెల్ అధ్వర్యం లో నారాయణ ఐఏఎస్ , కోచింగ్ సెంటర్, హైదరాబాద్ వారిచే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సంబం దించి ఉచిత అవ గాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్




కె.మహబూబ్ బాషా మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు చాలా అవకాశాలు ఉన్నాయని ముఖ్యంగా సివిల్స్ సర్వీసెస్ పైన డిగ్రీ నుండే దృష్టి పెట్టి వాటి కొరకు కసరత్తు మొదలు పెట్టాలని సూచించారు. నారాయణ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ అధ్యాపకులు హర్షవర్ధన్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ లో 27 రకాలు ఉన్నాయని,ప్రజలకు సేవను అందించడానికి ఉత్తమమైన మార్గాలని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా సివిల్ సర్వీసెస్ పరీక్ష విధానం ను తెలియజేశారు.విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా సివిల్ సర్వీసెస్ కోచింగ్ చెప్పే ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా .సుశీలమ్మ, నాక్ కోర్డినేటర్ డా. పాల్ దేవదానం, కెరీర్ గైడెన్స్ సెల్ ఇన్చార్జి రాజశేఖర్, డా. ఖాదర్ భాష ,లక్ష్మన్న, తిప్పేస్వామి, నరసింహులు, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి నిర్మాణం కోసం...
# రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్**

**పెద్ద వడుగూరు జనవరి 28 సూర్య న్యూస్:** ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇవ్వాలని జనవరి 17న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించడాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పెద్దవడుగూరు లోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పార్టీ కార్యదర్శి వెంకటరాముడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ... విజయవాడ లోని సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో 26 జిల్లాల కార్యదర్శులు, పట్టణ కార్యదర్శులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య ఆఫీస్ బేరర్ ల సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మూడు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించబడిందన్నారు. ఈ విషయాలపై ఒక కార్యచరణ కూడా రూపుదిద్దించి దానికి రాష్ట్ర పార్టీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రధాన అంశంగా గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, గాను మూడు సెంట్లుగా, పట్టణాల్లో 1 సెంటు రెండు సెంట్లుగా చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం నాలుగు లక్షల నుంచి పెరిగిన ధరల దృష్టిలో పెట్టుకుని ఐదు లక్షలకు పెంచాలన్నారు. 10 సంవత్సరాల కాలం పాటు నివాసముంటున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు పూర్తి చేసి కలెక్టరేట్ కార్యాలయంలో ఇవ్వడం జరిగిందన్నారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఇంటి పట్టాలు దరఖాస్తులు పూర్తి చేసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దుచేయాలి! పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాలను ప్రభుత్వమే భరించాలన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అదానీ కంపెనీలతో రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో



పెద్దఎత్తున అవినీతి జరిగిందనేది సిపిఐ ముందునుండీ ఆరోపించిందన్నారు. దీనిపై అక్టోబర్ 24వ తేదీన న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ కోర్టులో కేసు నమోదైంది. ఆ కేసులో గౌతమ్ అదానీ, సాగర్ అదానీలు పెద్ద ఎత్తున లంచాలు ముట్టజెప్పి, ప్రత్యేకించి విద్యుత్ ఒప్పందాల్లో సెకీ ద్వారా లబ్దిపొందారని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్లో రూ.1750 కోట్లు లంచాలుగా ముట్టజెప్పడం ద్వారా లబ్దిపొందినట్లు చెబుతున్నారు. చివరికి అమెరికాలోని న్యూయార్స్ ఈస్టన్ డిస్ట్రిక్ట్ కోర్టులో కేసు నమోదయ్యిందంటే అదానీ అవినీతిపర్వం పరాకాష్టకు చేరింది. గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, వినీజైజైన్, రంజిత్గుప్తా, సౌరభ్ అగర్వాల్, దీపక్ మల్హోత్రా, రూపేష్ అగర్వాల్ అనే వారిపై దాదాపు ఏడుగురికి నోటీసులు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రజలకు తెలిసిన విషయమే అన్నారు. ఏపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ వారు మోపిన 2022-23 ఆర్థిక సంవత్సరానికి చెందిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రూ.6072 కోట్ల విద్యుత్ భారం 2024 డిసెంబర్ నెల నుండి వినియోగదారులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో ప్రతిపక్షంలో ఉండగా వామపక్షాలతోపాటు స్మార్ట్ మీటర్లను తీవ్రంగా వ్యతిరేకించింది. కాని అధికారం చేపట్టాక మళ్లీ స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రయత్నిస్తూ మరో రూ.7 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారు అన్నారు. గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు "మేము అధికారంలోకొస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ చార్జీలను పెంచబోమని, వీలైతే తగ్గించేందుకు ప్రయత్నిస్తామని' చెప్పారు. కాని ఇప్పుడు దాదాపు రూ.15,484 కోట్ల విద్యుత్ భారాలను రాష్ట్ర ప్రజలపై మోపేందుకు సిద్ధమవ్వడం విచారకరమన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అదానీతో జగన్ సర్కార్ చేసుకున్న చీకటి ఒప్పందాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. అదానీ కుంభకోణంలో అవినీతికి పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశు ద్ధి ఉంటే గత వైసిపి ప్రభుత్వం అదానీ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దుచేయాలి. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై మోపిన విద్యుత్ భారాలను విరమించుకోవాలని, ఆయా భారాలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ "పదేపదే అంబేద్కర్ అని ఎందుకంటారు? అంబేద్కర్ కు బదులు ఏ హిందూ దేవుడినైనా తలచుకుంటే స్వర్గానికి వెళ్తారు" అని వ్యాఖ్యానించడం దుర్మార్గం. అమిత్ షా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను కించపరుస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి వెంకటరాముడు సీనియర్ నాయకులు నారాయణ,హుస్సేన్ పీరా,సీపీఐ మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, రంగనాయకులు, అల్లా బకాష్,శ్రీనివాసులు రెడ్డి, ఆదినారాయణ,నాగేంద్,రామయ్య,ఓం రామయ్య, ముత్యాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 29 జనవరి, 2025

### మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ...

## అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం

**తాళ్లపూడి జనవరి 28 సూర్య న్యూస్ :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగ ను కేంద్రంలో అధికారంలో



ఉన్న బీజేపీ ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల పైడిమెట్ట గ్రామ జగ్జీవన్ సమైక్య సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగ్జీవన్ సమాఖ్య అధ్యక్షుడు దేవరపల్లి రవి ఆధ్వర్యంలో పైడిమెట్ట లోని బాబు జగ్జీవన్ విగ్రహానికి పూల మాలలు వేసి మాదిగ డప్పు మోగిస్తూ ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి మందా కృష్ణ మాదిగ కు జేజే లు పలుకుతూ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సమాఖ్య సభ్యులు గెడ్డం గణేష్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ కేవలం మాదిగ హక్కుల కోసమే కాకుండా తెలుగు రాష్ట్రాలలో అనేక సామాజిక, మానవీయ అంశాలపై పోరాటాలు చేశారని తెలిపారు. ఆరోగ్యశ్రీ అనే పథకం రావడానికి కారణమయ్యారని తెలిపారు అంతేకాకుండా గుండె జబ్బులు పిల్లలకు ఉచితంగా ఆపరేషన్లు, వికలాంగులకు, వృద్ధులకు పించన్ల పెంపు, తెలంగాణలో మనిషికి 6 కేజీల రేషన్ బియ్యం కోటా పెంపు మందకృష్ణ ఉద్యమ పోరాట ఫలితాలే అని తెలిపారు. దళితులు దగా పడ్డ ఘటనలైన కారంచేడు, చుండూరు, లక్ష్మీపురం లాంటి ఘటనలలో కృష్ణ మాదిగ పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు సామాజిక సమస్యలపై పోరాటం చేసిన ఒక ఉద్యమకారుడికి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం పట్ల ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి మాదిగ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు జగ్జీవన్ సమైక్య సభ్యులు డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ సామాజిక పోరాట విప్లవ వీరుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం శుభపరిణామం అని అన్నారు ఆయన ఆశయం ఎస్సీ వర్గీకరణ త్వరలోనే నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ మాదిగ యువత విద్య ప్రాముఖ్యత పై దృష్టి నిలపాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కొప్పాక పోశయ్య, ముప్పిడి రవి, కొల్లి దుర్గారావు, ఆలీ, జె పాపారావు, కె సురేష్, గెడ్డం రాజు, బొట్టా భాస్కరరావు, కొడమంచిలి చంద్రశేఖర్, కొల్లి చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు అండగా ఉంటాను

**జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 28 సూర్య న్యూస్** విజయవాడలోని హొటల్ ఐలపురం నందు ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.ఎన్.మారెష్ ఆధ్వర్యంలో నిర్వహించిన




ఓబీసీ డిమాండ్ల కై సాధన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను , బీజేపీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య , టీడీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ తాను మొదటి నుండి బిసి పక్షపాతినని, బీసీల సమస్యల పరిష్కార దిశగా జనసేన పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఓబీసీ రిజర్వేషన్ల బిల్లుపై పవన్ కళ్యాణ్ తో చర్చిస్తామన్నారు. త్వరలోనే ఆర్ కృష్ణయ్య , బీద మస్తాన్ రావు , బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కూటమి నేతల్లో ఉన్న బీసీ నాయకులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఓబిసి డిమాండ్లను చర్చిద్దాం అని, బీసీల సమస్యల కొరకు ఆది నుండి పోరాడుతున్న రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పేలిన గ్యాస్ సిలిండర్

**ఇద్దరు మృతి 9 మందికి గాయాలు**

**నంద్యాల జనవరి 28 సూర్య న్యూస్:** నంద్యాల పరిధిలోని గ్రామంలో ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనలో ఇద్దరు మృతి చెందగా 9 మందికి గాయాలు అయ్యాయి.





చాప రేవులకు చెందిన వెంకటమ్మ ఇంటికి బేతంచెర్ల మండలం పెండకల్లు గ్రామానికి చెందిన సుబ్బమ్మ రాముడు అనే బంధువులు సోమవారం రాత్రి వచ్చారు. వారికి రాత్రి భోజనాలు వండిపెట్టిన తర్వాత పొరపాటున గ్యాస్ ఆఫ్ చేయకుండా నిద్రపోయారు. గ్యాస్ లీక్ అవడంతో మంగళవారం తెల్లవారుజామున వంటగది లైట్ వేయగా గ్యాస్ సిలిండర్ పేలినట్టు గ్రామస్తులు తెలిపారు. పేలుడు దాటికి పైకప్పు కొద్దిగా పూర్తిగా కిందికి పడిపోయింది. ఈ ప్రమాదంలో వెంకటమ్మతో పాటు దినేష్ అనే పదేళ్ల బాలుడు కూడా మృతి చెందాడు. గాయపడిన వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.

### సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను

## ఆవిష్కరించిన జౌళి శాఖ ఏడి శ్రీనివాసరెడ్డి



**యాడికి జనవరి 28 సూర్య న్యూస్ :** జిల్లాలోని జౌళి శాఖ ఏడి శ్రీనివాసులు రెడ్డి సూర్య వెలుగు జాతీయ తెలుగు దిన పత్రిక 2025 క్యాలెండర్‌ను ఏడి శ్రీనివాసులు రెడ్డి ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం వార్తా కథనాలు రాస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తోందన్నారు. సామాన్యులను ఆలోచింప చేసి ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జౌళి ఏడి శ్రీనివాసులు రెడ్డి సూర్య వెలుగు జాతీయ దిన పత్రిక విలేఖరి బండారు బాలకృష్ణ, సూర్య వెలుగు పత్రిక విలేఖరి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, పెద్దవడుగూరు సూర్య వెలుగు విలేకరి బడిగించల హేమంత్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పదవికే అయన అలంకారం

**ప్రొద్దుటూరు జనవరి 29సూర్య న్యూస్ :** మన ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని తెలుగు చలనచిత్ర రంగంలో బాలనటుడిగా ప్రవేశం చేసి సాంఘిక, జానపద, పౌరాణిక, చారిత్రాత్మక, సోషియో ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్, ఫ్యాక్షన్ చిత్రాలలోని పాత్రలెన్నింటినో అవలీలగా పోషించి తనదైన అద్భుతమైన నటనా చాతుర్యంతో ఆబాల గోపాలన్ని అలరిస్తూ అపారమైన అభిమానుల్ని స్వంతం చేసుకుని, 50 వసంతాల తన నటజీవితంలో హ్యాట్రిక్స్, డబుల్ హ్యాట్రిక్స్ విజయాల్ని ఎన్నింటినో తన కీర్తికిరీటంలో పొందుపరుచుకుని, తనను ఆదరిస్తున్న ప్రజలకు తన తండ్రి బాటలో కొంతైనా సేవచేయాలనే సంకల్పంతో రాజకీయ రంగంలో కూడా ప్రవేశించి హిందూపురం నియోజకవర్గం నుండి తెలుగుదేశంపార్టీ శాసనసభ్యునిగా వరుసగా 3 సార్లు గెలిచి రాజకీయరంగంలో కూడా హ్యాట్రిక్ సాధించిన తండ్రికి తగ్గ తనయుడు, తన తల్లి పేరు మీద బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా నిరుపేదలందరికీ కార్పోరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ మానవత్వాన్ని చాటుతూ పండుగైనా, ఫంక్షన్ అయినా, పబ్ అయినా, ఎక్కడైనా ఎప్పుడైనా సందర్భం ఏదైనా చిన్నా పెద్దా ఎవరైనా పలికే జై బాలయ్య! అనే నినాదం తన స్వంతం చేసుకుని, తన గురించి చెడుగా ఎవరెన్ని మాటలన్నా మౌనంగా తన పని తాను చేసుకుంటూ







చలనచిత్ర, రాజకీయ, సేవా రంగాల్లో తనదైన ముద్రవేసి ఆరు పదుల వయసు పైబడినా పదహారేళ్ళ కుర్రాడిలా తెలుగు సినీ వినీలాకాశంలో తారాజువ్వలా దూసుకునిపోతున్న నిర్మాతల కొంగు బంగారం, బాక్సాఫీస్ బొనాంజా, చలనచిత్ర పరిశ్రమ మణిమకుటం, తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ, నందమూరి వంశోద్ధీపకుడు, మా అభిమాన నాయకుడు, నటసింహ నందమూరి బాలకృష్ణ గారు చలనచిత్ర, రాజకీయ, వైద్యరంగాల్లో చేస్తున్న సేవలను గుర్తించిన కేంద్రప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ సత్కారాన్ని ప్రకటించిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరు బాలకృష్ణ డా.మచ్చా నాగభూషణం ఆధ్వర్యం లో భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టిన యీ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహ, కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, కడప పార్లమెంటరీ కార్యదర్శి సి.సిద్ధయ్య, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు జి.ఎస్.చాంద్ బాష, సిజె.సమర, తాటి సుధాకరయాదవ్, బళ్ళాని రాము, కీర్తిసురేష్, స్టూడియో బాలు, చష్వంత్ కుమార్, సీనియర్ నందమూరి అభిమానులు తోట చంద్రశేఖర్, జిలాన్ బాష, టిడిపి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### హజరత్ సయ్యద్ బాజీమహాత్ముల

## ఉరుసు మహొత్సవాలు

**ఏలూరు బ్యూరో జనవరి 28 సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పురాతన చరిత్ర కలిగిన ఏలూరు సయ్యద్ బాజీ దర్గాను సందర్శించి ప్రజలు వారి బాధలను తొలగించుకోవాలని



నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు అన్నారు.స్థానిక కోటదిబ్బలో ఉన్న హజారత్ సయ్యద్ బాజీ మహాత్ముల వారి ఉరుసు సందర్భంగా సోమవారం రాత్రి నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు సయ్యద్ బాజీ దర్గాను సందర్శించి ముజువర్లు షేక్ హుస్సేన్, షేక్ షాబీర్ హుస్సేన్, షేక్ షబ్బీర్ హుస్సేన్ దువా చేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా పెదబాబు మాట్లాడుతూ ఏలూరు కోట దిబ్బలో ఉన్న సయ్యద్ బాజీ దర్గాకు 356 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. గత 40 సంవత్సరాలుగా తను తన కుటుంబ సభ్యులు దర్గాను సందర్శించి ప్రశాంతత పొందుతు న్నామన్నారు. ఖవ్వాలి ప్రోగ్రాంరోజు వేలాదిమంది చుట్టుపక్కల గ్రామ ప్రజలు తరలివచ్చి సయ్యద్ బాజీ వారి దర్గాను సందర్శించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు, దేవరకొండ శ్రీనివాసరావు,పాము శ్యామ్యూల్,నున్న కిషోర్,ఈదుపల్లి పవన్,మెంటే శ్రీను,చలువాది శ్రీనివాసరావు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## APWJF మండల అధ్యక్షులుగా YS ఖాసీం



**సంజామల జనవరి 28 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సంజామల మండల అధ్యక్షుడుగా YS ఖాసీం (సాక్షి) ఏకగ్రీవంగా ఏన్నుకున్నా రు. మండల ఉపాధ్యక్షుడిగా నాగేశ్వర్లు, మహమ్మద్ రఫీ, కార్యదర్శి ప్రసాద్, ట్రెజరీ ముని శివ కృష్ణ కార్యవర్గ సభ్యులు శివ గోపాల్, నాగేంద్ర,సతీష్,రాజేష్ ప్రసాద్,యునుస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ జి మద్దయ్య యాదవ్, నియోజవర్గం ఉపాధ్యక్షులు రామచంద్ర రెడ్డి, నరసింహారెడ్డి, జోహార్, నియోజవర్గ కార్యదర్శి షాషావలి,బనగానపల్లె మండల ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ పాల్గొన్నారు.

### జడ్పీటిసి నిధులతో పెద్దహ్యాట గ్రామంలో

## సిసి రోడ్లకు శంకుస్థాపన



**హొళగుంద జనవరి 28 సూర్య న్యూస్:** మండలంలోని పెద్దహ్యాట గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన గావించారు. ఇందులో భాగంగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బావ శేషప్ప గ్రామ సర్పంచ్ ఏసాన్ భాష లు మాట్లాడుతూ పెద్దహ్యాట గ్రామంలో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆదేశాల మేరకు జడ్పీటిసి నిధులతో ఐదు లక్షల రూపాయలతో గ్రామంలోని వీరేశ్ ఇంటి నుంచి భద్ర ఇంటి వరకు సిసి రోడ్డుకు భూమి పూజ చేసినట్లు వారు తెలిపారు. అలాగే మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కేగిరి ఎంపీటీసీ శివన్న నాయకులు ముద్దప్ప, పంపా రెడ్డి, శేఖర్, నాగప్ప, ఆటో మల్లయ్య, చిన్నహ్యాట మల్లయ్య, పెద్దహ్యాట మల్లయ్య, వీరేష్, భద్ర, మఠ్రిస్వామి, దర్గప్ప, తదితరులు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లోనే కాదు

## రాజకీయంగా కూడా దూసుకుపోవాలి

**వ్యాపారాలకి పరిమితం కాకూడదు... ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలి**

**పార్వతీపురంజనవరి 28 సూర్య న్యూస్ :** ఆర్యవైశ్యులు రాజకీయాల్లో కూడా దూసుకుపోవాలని పార్వతీపురం మున్సిపల్ వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు




పిలుపునిచ్చారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య యిండుపూరు వెంకట్రావు కళ్యాణమండపంలో సంఘం సమావేశం జరిగింది. దీనిలో భాగంగా పలు విషయాలు పై చర్చలు జరిగాయి. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావుకు కుల పెద్దలు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆర్య వైశ్యులు రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ఆర్య వైశ్యులు ముందుండటం వైశ్య జాతి కి గర్వకారణమన్నారు. ఆర్య వైశ్యులు వ్యాపారాలు కే పరిమితం కాకుండా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎవరికి ఏపార్టీ సిద్ధాంతాలు నచ్చితే వారు ఆపార్టీలో చేరి రాజకీయంగా బలపడి మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని హితవు పలికారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు రావాలని కోరారు.

## శిరస్త్రాణం ధరించాలి

**: జిల్లా ఎస్పీ బిందు మాధవ్**

**కాకినాడ బ్యూరో జనవరి 28సూర్య న్యూస్ :** వాహనదారులు ప్రయాణ సమయంలో శిరస్త్రాణం (హెల్మెట్) తప్పనిసరిగా ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని కాకినాడ జిల్లా






ఎస్పీ గరికిపాటి బిందు మాధవ్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్పీ బిందు మాధవ్ హెల్మెట్ ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించి స్వయంగా వాహనం నడిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఉండడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని హెల్మెట్ యొక్క ఆవశ్యకత తెలియజేశారు. ఈ ర్యాలీ జిల్లా కార్యాలయం నుండి ప్రారంభమై భానుగుడి జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా మసీద్ సెంటర్, బాలాజీ చెరువు సెంటర్, జెడ్పి జంక్షన్, నూకాలమ్మ తల్లి గుడి, భానుగుడి జంక్షన్ నుండి జిల్లా కార్యాలయమునకు చేరుకుంది. ఈ ర్యాలీలో కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్ ఒకే వాహనంపై హెల్మెట్ ధరించి ప్రయాణించారు. ఈ ర్యాలీలో కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్ పాల్గొన్నారు.ఈ ర్యాలీకి ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్, ట్రాఫిక్ 2 ఇన్స్పెక్టర్ రామారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ సారధ్యం వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాంతి భద్రతల సిబ్బంది, పోలీస్ ట్రాఫిక్ సిబ్బంది, ఎన్హెచ్ఎఐ సిబ్బంది, మహిళా రక్షక్, డాక్టర్లు, లారీ డ్రైవర్లు క్లీనర్లు, ద్విచక్ర వాహనదారులు సుమారు 400 మంది వరకు ర్యాలీలో పాల్గొన్నారు.

### సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను...

## ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**యాడికి జనవరి 28 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడిలో సూర్య వెలుగు జాతీయ తెలుగు దిన పత్రిక 2025 క్యాలెండర్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభోదయం పత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ సమస్యల పైన మరియు సమాచారం పైన ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించు కోంటోందని తెలిపారు. ఇంకా మీ పత్రిక మరెన్నో



మైలురాయిలను చేరుకోవాలని కోరుకుంటు న్నామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాడపత్రి నియోజకవర్గ కో ఇన్చార్జ్ ఎం.పీ పుల్లయ్య, యాడికి మండల అధ్యక్షులు జీ నరసింహులు, యాడికి మండల ఉపాధ్యక్షులు ఎన్ సూర్యుడు, ఉప్పలపాడు రామకృష్ణ, కుళ్లాయప్ప, శుభోదయం పత్రిక విలేఖరి బండారు బాలకృష్ణ, సూర్య వెలుగు పత్రిక విలేఖరి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, యువతరం పత్రిక విలేఖరి బండారు ధనుంజయ, తదితరులు పాల్గొనడం జరిగింది.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## 167 కే నేషనల్ హైవే భూ సేకరణ సర్వేను అడ్డుకున్న రైతులు

### రైతులకు మద్దతుగా టీడీపీ నాయకులు భూమా బ్రహ్మానంద రెడ్డి

**నంద్యాల జనవరి 28 సూర్య న్యూస్:** రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, గ్రామ సభ లో ప్రభుత్వం ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసినా,రైతుల విన్నపాన్ని ఏ మాత్రం లెక్క చేయకుండా నేషనల్ హైవే అధికారులు 167 కె రహదారి కోసం బలవంతంగా భూసేకరణ చేయుటకు రావటాన్ని వ్యతిరేకిస్తూ నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో కానాల, రైతు నగర్ గ్రామాల రైతులు మంగళవారం నాడు సర్వే చేయకుండా అడ్డుకున్నారువందలాది మంది పోలీస్ బందోబస్తుతో సర్వే అధికారులు, రెవెన్యూ అధికారులు సర్వేచేయడాన్ని అడ్డుకున్నారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, సిపిఎం మండల కార్యదర్శి వి, బాల వెంకట్, రైతు నగరం, కానాల గ్రామ రైతు పెద్దలు శంకరావ్, గాండ్ల మనోహర్, తెలుగు చిన్నమ్మ, ప్రభాకర్ ల ఆధ్వర్యంలో రైతులందరూ సర్వే పనులను అడ్డుకున్నారు. సందర్భంగా నేషనల్ హైవే సర్వే అధికారులు, రెవిన్యూ అధికారులు ఖచ్చితంగా సర్వే పనులు చేపట్టాలని చెప్పగా గతంలో ఎంపీ, జిల్లా కలెక్టర్, నేషనల్ హైవే జిల్లా మరియు జాతీయ అధికారులకు అనేక వినతి పత్రాలు సమర్పించి పేద ,మధ్యతరగతి రైతులకు ఎక్కువ నష్టం కలగకుండా, నిర్వాసితుల సంఖ్య తగ్గే విధంగా,



సేకరణకు అవసరమైన రైతుల భూమి విస్తీర్ణం తగ్గే విధంగా ఇప్పటికే ఉన్న ప్రభుత్వ రహదారి స్థలాన్ని ని జాతీయ రహదారికి ఉపయోగించు కోవాలన, ప్రత్యామ్నాయ పద్ధతిలో తగిన సూచనలు చేసి , ఆ భూమిలో భూ సేకరణ చేయమని అందుకు గ్రామంలో గ్రామ సభ నిర్వహించమని, 2013 భూ సేకరణ చట్టం అమలు చేయమని కోరిన ఏమాత్రం పట్టించుకోకుండా మళ్లీ సర్వేకు రావడానిఎన్నో వారు వ్యతిరేకించారు. ఇప్పటికైనా సర్వే అధికారులు పెగ్ మార్కింగ్ పేరుతో రైతుల పచ్చని పొలాల్లో పోలీసులతో బలవంతంగా భూ సేకరణ చేపట్టితే రైతాంగం తీవ్రంగా నష్టపోతారు. కావున సర్వే పనులు జరుపుకోకుండా వెనక్కి వెళ్లాలని వారు కోరారు. ఆందోళన చేస్తున్న రైతాంగానికి మద్దతుగా టిడిపి నాయకులు భూమా బ్రహ్మానంద రెడ్డి రైతుల వద్దకు వచ్చి నిన్ను హైవే అధికారులతో మాట్లాడడం జరిగింది. గత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల భూముల కాపాడడం కోసం పేద మధ్యతరగతి రైతులు భూముల్లో సర్వే చేయించిందని, వాటిని మార్చి రైతు లు ప్రతిపాదిస్తున్న ప్రభుత్వ భూముల్లో జాతీయ రహదారి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకోసం వెంటనే ముఖ్యమంత్రి తో కూడా మాట్లాడి రైతులకు నష్టం కలగకుండా చూస్తామని. అందుకు కొంత సమయం అధికారులు ఇవ్వాలని అప్పటివరకు సర్వే పనులను ఆపాలని రైతులందరూ కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెంకటేశ్వర్లు, సాకలి మద్దిలేటి, శీను, టిడిపి నాయకులు గుర్నాథ్ రెడ్డి, జమాల్ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

### డీలర్ రామకృష్ణారెడ్డి...

## కుటుంబ సభ్యుల పరామర్శ

### కూటమి ప్రభుత్వం పై ఘాటుగా వ్యాఖ్యలు చేసినకడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

**లింగాల జనవరి 28 సూర్య న్యూస్:** మండల పరిధిలోని చిన్నకూడాల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన రేషన్ డీలర్ రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను






పరామర్శించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఘాటుగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం కోసం సూపర్ సిక్స్ పేరుతో తప్పుడు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయలేని అనడం సిగ్గుచేటుకూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చేటప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆలోచించకుండా ఇచ్చి ఇప్పుడు ఆర్థిక పరిస్థితి బాగోలేదు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయమని చెప్పడం సిగ్గుచేటు 2019లో వైసిపి అధికారం చేపట్టినప్పటికీ రాష్ట్ర ఖజానాలో 100 కోట్లు మాత్రమే ఉండేదని ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం వైసిపి ప్రభుత్వం చేసిందని అదేవిధంగా రెండు సంవత్సరాల పాటు కోవిడ్ కారణంగా ఆర్థిక ఆదాయం రాకపోయినా వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం జరిగినదని అన్నారు.టిడిపి ఎన్నికల కోసం హామీలు ఇవ్వడం తప్ప అమలు చేయడం ఏనాటికి పూర్తి స్థాయిలో జరగలేదని అన్నారు. పరిపాలన విషయంలో వైయస్సార్ జిల్లాలో ప్రస్తుతం అధికార పక్ష నాయకులు జూదాన్ని విపరీతంగా ప్రోత్సహించడం జరుగుతుందని దాని ద్వారా వచ్చే డబ్బులు నాయకులకు రోజువారి ఖాతాలుగా అందుతున్నాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేల ఎకరాల భూములకు నీళ్లు అందించే ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు జరగగా ట్రాన్స్ ఫార్మర్ లుపాడై నేటికే మూడు నెలలు పూర్తవుతుండగా వాటిని ఎవరు కూడా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని వాటి పరిస్థితిపై అధికారులను అడగకపోవడం రైతులను పూర్తిస్థాయిలో మోసం చేయడమేమని అవే వేల ఎకరాలకు నీరు అందించి ఉంటే నేడు రైతుల పంట పొలాలలో అరటి పెట్టుకొని ఆనందంగా ఉండేవారని వాటిని పట్టించుకోవడం లేదని,ట్రాన్స్ ఫార్మర్ ల విషయమై అధికారులకు నేను తెలియజేయడం జరిగినది దానికి అయ్యే ఖర్చు నేను హామీ ఇవ్వడం కూడా జరిగినది వాటికి వారు ఇప్పటికే స్పందించకపోవడం దారుణమని అన్నారు.

### కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ 34 మంది లబ్ధిదారులకు


## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం జనవరి 28 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ నందు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ 34 మందికి కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ఈనెల 26వ తారీఖున నాలుగు మంచి పథకాలను ప్రారంభించడం జరిగిందని త్వరలోనే ఆ నాలుగు పథకాలు అందరికి అందేలాగా చూస్తా అన్నారు. ఇల్లు రాలేదని ఎవరు బాధపడవద్దని ఈ ఐదు సంవత్సరాల కాలంలో విడతల వారీగా అందరికీ ఇల్లు వస్తాయని అందరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదేనని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులు ఎమ్మార్వో స్వర్ణ, ఎంపీడీవో వరప్రసాద్, ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయంలో భక్తుల సందడి

**ఆత్రేయపురం జనవరి 28 సూర్య న్యూస్ :** ఏడు వారాలు వాడపల్లి వెంకన్నను మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. కోనసీమ తిరుమల





తిరుపతి వాడపల్లి ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయానికి మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని అనంతరం అష్టోత్తర పూజలు పాల్గొన్నారు. అలాగే పెదన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఇచ్చిసత్కరించారు. అలాగే భీమవరం చెందిన సుబ్బారాజు, జానకమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు.25,000 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు దాతలకు వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో సత్కరించారు.

## గద్దర్నీ అవమానించడం తెలంగాణ ఉద్యమాన్ని అవమానపరచడమే

### గద్దర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి

**అశ్వాపురంజనవరి 28 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని సిపిఐ ఆఫీస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి




ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ సాయి మాట్లాడుతూ సాహిత్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన యుద్ధనౌక గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు, బిజెపి నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డులు ఇవ్వడం అవసరమని కేంద్ర మంత్రి బండి సంజయ్ ను నిలదీశారు, బిజెపి చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసునని గాంధీని చంపిన గాడ్సేది బిజెపి ఆర్ఎస్ఎస్ కాదని ప్రశ్నించారు.

### మిర్చి రైతుల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికీ

## తీసుకువెళ్తాం : విమల భాను

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 28 సూర్య న్యూస్** నియోజకవర్గ వ్యాప్తంగా మిర్చి పంటలకు తెగులు ఏర్పడి తీవ్రంగా నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని



విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అన్నారు. రైతుల సమస్యలను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ద్వారా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి తగిన నష్ట పరిహారం అందిలా చూస్తామని విమలభాను తెలిపారు. మంగళవారం,జగ్గయ్యపేట మండలం, రామచంద్రునిపేట గ్రామనికి చెందిన పలువురు మిర్చి రైతులు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ని కలిసేందుకు ఆయన నివాసానికి వచ్చారు. ఉదయభాను లేకపోవడంతో ఆయన సతీమణి విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను కి వినతిపత్రం అందజేసి వారి సమస్యలను విన్నవించారు. సుమారు 300 ఎకరాలు ఎండు మిర్చి, పచ్చి మిర్చి సాగు చెయ్యడం జరిగిందన్నారు. ఎకరానికి 1.5 లక్షల రూపాయలు వెచ్చించి సాగు చెయ్యగా వేరుకుళ్లు తెగులు వచ్చి పంట పూర్తిగా నష్టపోతుందని వాపోయారు. ప్రభుత్వం సుమారు ఎకరానికి లక్ష రూపాయలు చెప్పున నష్ట పరిహారం అందించి తమను ఆదుకోవాలని కోరారు.అనంతరం రైతులతో విమలభాను మాట్లాడుతూ నష్టానికి గురైన రైతుల సమస్యలను ఉదయభాను ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి మీకు న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు నష్టపోకుండా వారికి అన్నివిధాల అండగా ఉంటూ వారి సంకేమానికి కృషి చేస్తుందని చెప్పారు. అన్నదాతలు ఎంతో కష్టపడి పంటలు పండిస్తున్నారు అని ఆ పండిన పంట ఎంతో విలువైనది అని దానిని విందులు, వినోదాలు పేరిట ఎవ్వరు వృధా చెయ్యకుండా చూసుకోవాలని ఆమె కోరారు. అప్పుడే రైతు పండించే పంటకు, వారి కష్టానికి ఫలితం ఉంటుందని తెలిపారు. అనంతరం ఎంతో కాలంగా భూమిని నమ్ముకొని పంటలను పండిస్తున్న అన్నదాతలను విమలభాను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రునిపేట సర్పంచ్ మద్దుల రామకృష్ణ, సిపిఎం పార్టీ నాయకురాలు సోమోజు నాగమణి, ఆరెగడ్ల పెద్ద అంకయ్య, ఆరెగడ్డ ఆంజనేయులు, రాయల నరసింహారావు, రాయల హనుమంతరావు, పుట్టం అనంతరం, కమ్మాలపల్లి అప్పారావు, బొల్లు నాగేశ్వరరావు, చుక్క చిన్న యాకోబు, చుక్క రాజు, కొత్త కోటయ్య, ఏపూరి నాగరాజు,ముద్దుల శ్రీనివాసరావు,ముద్దుల లక్ష్మణ, ఆరెగడ్డ హనుమంతరావు, కమ్మాలపల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాయచోటి తహశీల్దార్ పుల్లారెడ్డి

**అన్నమయ్య బ్యూరో జనవరి 28 సూర్య న్యూస్ :** రాయచోటిలోని పలు మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు



రావడంతో మాసాపేట మీ సేవా కేంద్రం, రాయచోటి పట్టణంలోని పలు మీ సేవా కేంద్రాల్లో రాయచోటి తహశీల్దార్ పుల్లారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన సేవా రుసుము కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తే మీ సేవా కేంద్రాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో తహశీల్దార్ తో పాటు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రశాంతి, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రానున్నవి సౌరశక్తి రోజులే...

### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట జనవరి28 సూర్య న్యూస్ :** రానున్న రోజుల్లో సౌరశక్తి ప్రధాన శక్తి వనరుగా మారబోతున్నదని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య)అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో పురపాలక సంఘ పరిధిలో మంగళవారం ప్రధాన మంత్రి సూర్య ఘర్ పై పుర ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ రానున్న కాలం మొత్తం సౌరశక్తి మీద ఆధారపడి ఉంటుందని, ప్రతి ఒక్కరు సోలార్ నీ ఏర్పాటు చేసుకుని ఖర్చుని తగ్గించుకోవచ్చని, ఆదాయం కూడా పెంచుకోవచ్చని అన్నారు.మరియు సౌరశక్తి ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు.సచివాలయ సిబ్బంది సోలార్ సిస్టం యొక్క ఉపయోగాలను పుర ప్రజలకు తెలియజేసి తద్వారా రిజిస్ట్రేషన్ లను పెంచవలసిందిగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అత్యధిక రిజిస్ట్రేషన్ నమోదు చేయుటకు కృషి చేయవలసిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వర రావు, తహసిల్దార్ మనోహర్, కమీషనర్ రామ్మోహనరావు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి,సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పురపాలక సిబ్బంది,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



### కూటమి పాలనలో...

## బాదుడే బాదుడు మొదలైంది

### కాంగ్రెస్ నేత కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి


**పులివెందుల జనవరి 28 సూర్య న్యూస్:** కూటమి పాలనలో బాదుడు మొదలైందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే వివిధ రకాల చార్జీలు, పన్నులు తదితర వాటిని పెంచమని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు హామీల మీద హామీలు గుప్పించారన్నారు, ప్రస్తుతం పాలన పరిస్థితి చూస్తే వాటిని పెంచకపోతే ప్రభుత్వ పాలన మనుగడ సాధ్యం కాదన్నట్లు చంద్రబాబు చెప్పకనే చెబుతున్నారన్నారు, ఇందుకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు ఓ తార్కానమన్నారు ఇప్పటికే విద్యుత్ చార్జీలు పెంచారని తిరుపాల్ రెడ్డి వెల్లడించారు గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని, ఈ అప్పులన్నీ తీర్చాలంటే తప్పని పరిస్థితులలో పెంచుతామంటూ చంద్రబాబు బహిరంగ ప్రకటన చేయడం కూటమి బాదుడకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వము పై అప్పటి ప్రతిపక్ష నేతగా చంద్రబాబు బాదుడే బాదుడు అంటూ విమర్శించారన్నారు, ఇప్పుడు అధికారం చేయికించుకున్న తర్వాత బాదుడుపై తాము కూడా ఏమాత్రం తగ్గమని చంద్రబాబు వ్యవహరించడం కూటమి నిరంకుశ పాలనకు అద్దం పడుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పులపాలైన ఆంధ్రప్రదేశ్ ను చక్కబెడతనంటూనే మరో వైపు బాదుడుకు తెర లేపడం సర్వత్ర విమర్శలకు దారితీస్తోందన్నారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఆలోచించుకొని పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించి, అలాగే తదుపరి పెంచనున్న రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా యధావిధిగానే కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తున్నట్లు తిరుపాల్ రెడ్డి అన్నారు.



## ఆఖరి మజిలీ స్థలానికి శ్రమదానం

### చొరవ తీసుకున్న టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలాజీ

**ఏలూరు బ్యూరో జనవరి 28 సూర్య న్యూస్:** స్థానిక నగరపాలక సంస్థ మూడవ డివిజన్ పరిధిలోని హిందూ స్మశాన వాటికలో ఆఖరి మజిలీ ప్రస్తానానికి అనేక అవస్థలు. మరణించిన పార్థివ దేహానికి అంతిమ సంస్కారం చేయడానికి అనేక అవస్థలు పడుతున్న విషయాన్ని గమనించిన తేదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ స్మశాన వాటిక అభివృద్ధికి నడుం బిగించారు.స్థానిక మూడవ డివిజన్ లో టిడిపి కార్యకర్తలు, పెద్దలతో సంప్రదించి సమస్యను స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) దృష్టికి స్పందించిన బడేటి చంటి యుద్ధ ప్రాతిపదికన తన సొంత నిధులు మంజూరు చేసి స్మశాన వాటికలో బోరు ను అప్పటికప్పుడు నిర్మించారు.స్వచ్ఛభారత్ లో భాగంగా మంగళవారం స్థానిక పెద్దలు, టిడిపి కార్యకర్తలతో కలిసి స్వయంగా శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా జాలా బాలాజీ మాట్లాడుతూ నగర మున్సిపల్ పరిధిలోని మూడో డివిజన్లో శ్మశాన వాటికకు గత కొన్ని సంవత్సరాలుగా కనీస సౌకర్యాలు లేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు.



చెట్ల పొదలతో నడవడానికి వీలులేని పరిస్థితి దాపురించిందన్నారు.ఎవరైనా మరణిస్తే కనీసం నడవడానికి కూడా రహదారి లేని దీనస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.పిచ్చి మొక్కలతో నిండిపోయి స్నానాల వాటిక వాడుకునే పరిస్థితి లేదన్నారు.దహన సంస్కారాలు అయిన తర్వాత కనీసం స్నానం చేయడానికి నీటి సౌకర్యం లేక ఇతరుల మీద ఆధారపడే పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమస్యను స్థానిక పెద్దలు, టిడిపి కార్యకర్తలు మూడవ డివిజన్ టిడిపి అధ్యక్షులు చనపతి వెంకటరమణ, జాలా శివశంకర్ తదితరులు స్థానిక శాసనసభ్యుడు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే యుద్ధ ప్రాతిపదికన తన సొంత నిధులు మంజూరు చేసి బోర్ వేయించారని తెలిపారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బడేటి చంటికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది,స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి
# ఉన్నత స్థాయికి ఎదగాలి


**విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో కూడా రాణించాలి**

**క్రీడాకారులకు విద్య, ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో జనవరి 28 సూర్య న్యూస్** విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



పేర్కొన్నారు. మంగళవారం గాలి వీడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండిపల్లి నాగిరెడ్డి జ్ఞాపకార్థం ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన మెగా టాలెంట్ టెస్ట్ విజేతలకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలన్నారు. మన ప్రాంతం విద్యార్థులు బాగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు మరియు సాఫ్ట్వేర్ రంగాలలో స్థిరపడ్డారని మీరు కూడా బాగా చదివి మంచి ఉద్యోగాలు పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా ముందుకు వెళ్లినట్లయితే అనుకున్నది సాధించవచ్చునన్నారు. విద్యార్థులు చదువుపైనే కాకుండా క్రీడలలో కూడా రానించి శరీర దారుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు విద్య ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల కోరిక మేరకు త్వరలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు క్రీడా ప్రాంగణానికి, టెన్నిస్ కోర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత...
# మాసోత్సవాల సందర్భంగా బైక్ ర్యాలీ

**హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించిన కృష్ణా జిల్లా పోలీసులు**

**కృష్ణా బ్యూరో జనవరి 28సూర్య న్యూస్ :** హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం, హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు, జిల్లా ఎస్పీ




ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు మచిలీపట్నం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.వి. శివకుమార్ చిలకలపూడి సిఐ షేక్ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బందర్ కోనేరు సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ పరాసుపేట, కోట వారి తుళ్ల సెంటర్ మీదుగా తిరిగి కోనేరు సెంటర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పోలీసులు ద్విచక్ర వాహనాలతో పాల్గొని, ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించడం హెల్మెట్ ధరించడం ఎందుకు అవసరమో స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.వి. శివకుమార్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించడం ప్రాణాలను రక్షించే ప్రధానమైన చర్య. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించడం ద్వారా రక్షణ పొందడం మాత్రమే కాకుండా, నూతన తరాలకు ఆదర్శంగా నిలవాలి" అని చెప్పారు. చిలకలపూడి సిఐ షేక్ అబ్దుల్ నబీ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని, హెల్మెట్ వినియోగాన్ని రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని కోరుతున్నాం. రోడ్డు భద్రత ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా, సమాజంపై ఉన్న బాధ్యత కూడా" అని అభిప్రాయపడ్డారు. ర్యాలీలో పాల్గొన్న పోలీసులు ట్రాఫిక్ సిబ్బంది బైక్లపై హెల్మెట్ వినియోగం ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు వివరించడంతో పాటు, ఈ చర్య ద్వారా కుటుంబాలను రక్షించుకోవడం ఎంత ముఖ్యమో స్పష్టంగా తెలియజేశారు.

## గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సదరన్ క్యాంపులో
# మానసిక వికలాంగులకు అన్న ప్రసాదం వితరణ

**నంద్యాల జనవరి 28 సూర్య న్యూస్** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిఎంహెచ్వో ఆదేశాల మేరకు ఈరోజు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సదరన్ క్యాంపు సందర్భంగా




మానసిక వికలాంగులకు మరియు కంటి పరీక్షలకు వచ్చినటువంటి వారికి నంద్యాల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి డాక్టర్ కాంతారావు నాయక్ హాజరై అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారని నంద్యాల జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రొక్కం నాగేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి యాకూబ్, గౌరవ సలహాదారులు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాలుడు, సోహెల్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు మరియు మధు, ఉబేదుల్లా, నయూమ్, అల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

## తిరుపతి వైకుంఠం ఏకాదశి రోజు గాయపడిన
# ఆలూరు వెంకటలక్ష్మికి 2లక్షల చెక్కు వితరణ

**కర్నూలు జనవరి 28 సూర్య న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో వైకుంఠం ఏకాదశి రోజున క్యూ లైన్ లో స్వల్పంగా గాయపడిన ఆలూరు కు చెందిన వెంకటలక్ష్మి అనే




మహిళకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆమెకు రూ.2 లక్షల రూపాయల చెక్కును మంత్రి టీజీ భరత్ టిటిడి సభ్యుడు మల్లెల రాజశేఖర్ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ చేతుల మీదుగా అందించారు మంగళవారం టి జి భరత్ క్యాంపు కార్యాలయంలో ఆమెకు అందజేశారు. రెండు లక్షల రూపాయల చెక్కును అందుకున్న ఆలూరు వెంకటలక్ష్మి తెదేపా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన ర్యాలీ

**కరెంట్ బిల్లు భారానికి పూర్తి స్థాయిలో చెక్ పెట్టేందుకే వీలు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 28 సూర్య న్యూస్** ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని గణనీయంగా తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రాయోజిత పథకమైన పీఎం సూర్యఘర్ యోజన కింద ప్రతి ఇంటినీ సోలార్ ద్వారా విద్యుత్ వినియోగానికి అనుసంధానించేందుకు అడుగులు వేస్తోంది. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగపడుతున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం, జి.కొండూరులోని పీఎం సూర్యఘర్ యోజన పథకం గురించి మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. జి.కొండూరులో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడలి నుంచి పులివాగు వంతెన వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ పర్యావరణానికి తద్వారా ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా ప్రతిఒక్కరూ వెళ్లి, సౌర విద్యుత్ను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రధాని శ్రీ మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూర్య ఘర్ పథకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ పథకం 2024, ఫిబ్రవరి 15న ప్రారంభమైందన్నారు. ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్ను ఏర్పాటు చేసుకొని




కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా www.pmsuryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. హైదరాబాదులో, ఐతవరంలో తమ ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ గతంలో ఎప్పుడో అమర్చినట్లు వెల్లడించారు. కార్లు, ఎలక్ట్రానిక్ బైక్స్, విద్యుత్తు ఉపకరణాలను అన్నింటికీ చార్జింగ్ కు కూడా సోలార్ ద్వారా విద్యుత్తు పొందవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ కూడా దీనిపై పెద్ద ఎత్తున ప్రజలను, అధికార యంత్రాంగాన్ని చైతన్య పర్చుతున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గానికి 15వేల ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. కేటగిరిని బట్టి రాయితీపీఎం సూర్య ఘర్ యోజన గృహ విని యోగదారులకు మాత్రమే వర్తిస్తుంది. దీని కింద 3 రకాల సామర్థ్యంతో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. మూడు కిలోవాట్ల సామర్థ్యం ఉన్న రూఫ్టప్ ఏర్పాటు వ్యయం రూ.1.95 లక్షలు కాగా, రాయితీ రూ.78 వేలు వస్తుంది. రెండు కిలోవాట్లయితే రూ.1.40 లక్షలు కాగా రాయితీ రూ.60 వేలు వర్తిస్తుంది. ఒక కిలో వాట్ వ్యయం రూ.70 వేలు కాగా రూ.30 వేల రాయితీ లభిస్తుంది. లబ్ధిదారులు వారి ఇంటి విద్యుత్ వినియోగాన్ని బట్టి రూఫ్ టాప్ సామర్థ్యాన్ని ఎంపిక చేసుకోవచ్చు. లబ్ధిదారు వాటా 10 శాతం పోనూ, మిగతా మొత్తాన్ని 7% వడ్డీపై బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించే బాధ్యతను అధికారులు చేపట్టారు. ఒకవేళ లబ్ధిదారు 10 శాతం వాటా కూడా చెల్లించలేని స్థితిలో ఉంటే, ఆ మొత్తాన్ని బ్యాంకు, స్త్రీనిధి, పొదుపు మొత్తం నుంచి అందించనున్నారని శాసనసభ్యులు కృష్ణప్రసాదు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల) , ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ సయ్యద్ బాజీమహాత్ముల
# ఉరుసు మహోత్సవాలు

**ఏలూరు జనవరి 28 సూర్య న్యూస్ :**

రాష్ట్రవ్యాప్తంగా పురాతన చరిత్ర కలిగిన ఏలూరు సయ్యద్ బాజీ దర్గాను సందర్శించి ప్రజలు వారి బాధలను తొలగించుకోవాలని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు అన్నారు. స్థానిక కోటదిబ్బలో ఉన్న హజారత్ సయ్యద్ బాజీ మహాత్ములవారి ఉరుసు సందర్భంగా సోమవారం రాత్రి నగరపాలకసంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు సయ్యద్ బాజీ దర్గాను సందర్శించి ముజువర్లు షేక్ హుస్సేన్, షేక్ షాబీర్ హుస్సేన్, షేక్ షబ్బీర్ హుస్సేన్ దువా చేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా పెదబాబు మాట్లాడుతూ ఏలూరు కోట దిబ్బలో ఉన్న సయ్యద్ బాజీ దర్గాకు 356 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. గత 40 సంవత్సరాలుగా తను తన కుటుంబ సభ్యులు దర్గాను సందర్శించి ప్రశాంతత పొందుతు న్నామన్నారు. ఖవ్వాలి ప్రోగ్రాంరోజు వేలాదిమంది చుట్టుపక్కల గ్రామ ప్రజలు తరలివచ్చి సయ్యద్ బాజీ వారి దర్గాను సందర్శించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు,దేవరకొండ శ్రీనివాసరావు,పాము శ్యామ్యూల్, నున్న కిషోర్,ఈదుపల్లి పవన్,మెంటే శ్రీను,చలువాది శ్రీనివాసరావు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో 7వ డివిజన్ చిలకలపూడిలో పారిశుద్ధ్యాన్ని...
# పరిశీలించిన జిల్లా కలెక్టర్- డీకే బాలాజీ

**కృష్ణా బ్యూరో జనవరి 28సూర్య న్యూస్** నగరంలో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పారిశుద్ధ్యం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మున్సిపల్



అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం ఉదయం 1, 7వ డివిజన్లో పర్యటించి పారిశుద్ధ్యం పరిస్థితులు పరిశీలించారు. చిలకలపూడి పాండురంగ స్వామి టెంపుల్ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ డోర్ టు డోర్ పర్యటించి ఇళ్ల యజమానులు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో హౌస్ హెల్డ్ అందరికీ అవగాహన కల్పించాలని మునిసిపల్ సిబ్బందికి సూచించారు. నగరంలో ప్రతి షాపు ముందు తడి /పొడి చెత్తలు వేయుటకు 2 డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని, తడి, పొడి చెత్తలను వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడకుండా డస్ట్ బిన్స్ ఉపయోగించాలని షాపుల యజమానులకు సూచించారు. ప్రతి షాపుల వద్ద నుండి శానిటేషన్ సిబ్బంది వాహనాలలో చెత్తను సేకరించి తరలిస్తారని తెలిపారు. నగరంలో నిర్మించిన డ్రైన్లు అక్కడక్కడ కనెక్టివిటీ లేదని, డ్రైన్ల గ్యాప్ లు అన్ని కనెక్ట్ చేసే పనులు చేపట్టాలన్నారు. బందరు ఆర్డీఓ కే స్వాతి, నగర పాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# మిర్చి రైతులకు నష్టపరిహారం అందించాలి

**రైతు,కౌలు రైతు సంఘాల నిరసన**

**జగ్గయ్యపేట జనవరి28 సూర్య న్యూస్ :** ఏరుకుళ్ళు తెగులు వలన నష్టపోయిన మిర్చి పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం డివిజన్ నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడుతూ మండలంలోని రామచంద్రుని



పేట, షేర్ మహమ్మద్ పేట, తక్కేలపాడు, బూదవాడ తదితర గ్రామాల్లో మిర్చి పంట ఏరుకుళ్ళు తెగులు సోకి పంట ఎండిపోయింది దీంతో రైతుల చేతికి అందిన పంట నష్టపోవడంతో లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. కాబట్టి ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, జస్టిస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కు,మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకు,హార్టికల్చర్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్ నాగమణి,కోటా కృష్ణ,దంతాల నరేంద్ర రావేళ్ళ శేషు,వివి రాంప్రసాద్ ,కే వెంకటేశ్వరరావు, షేక్ గౌస్ మియా, కోట రవికుమార్,రామచంద్రునిపేట సర్పంచ్ మద్దుల రామకృష్ణ, రైతులు పుట్టం అనంత రాములు, ఆరెగడ్డ పెద్ద వెంకయ్య, రాయల నరసింహారావు, కమ్మలపల్లి అప్పారావు, సుక్క యాకోబు, బొల్లు నాగేశ్వరరావు, మద్దుల శ్రీనివాసరావు, మద్దుల లక్ష్మణ, కమ్మలపల్లి వినోద్, సుక్క రాజు, సుక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన యువకుడు మృతి

**మదనపల్లె జనవరి28 సూర్య న్యూస్:** ఉరి వేసుకొని ఆత్మహత్యకు యత్నించిన యువకుడు మృతి చెందినట్లు ముదివేడు పోలీసులు తెలిపారు. ఎస్సై దిలీప్ కుమార్ కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గంలోని కురబలకోట మండలం, కనసానోళ్లపల్లికి చెందిన రామచంద్ర కొడుకు రవి(23) కార్పెంటర్ పనిచేస్తూ తన తల్లిని పోషించుకునేవాడు. ఈ క్రమంలో అదే ఊరికి చెందిన ఓ వ్యక్తికి తన తల్లి పేరుతో ఉన్న ఇంటి స్థలం అమ్మేసి రిజిస్టర్ చేసి ఇచ్చేసారు. తిరిగి ఆస్థలం తమకే కావాలని ఏడాది




తరవాత ఆ స్థలం కోసం రవి, అతని తల్లి సోమవారం స్థలం కోసం గొడవపడ్డారు. దీంతో ఆ వ్యక్తి రవి ని మందలించడంతో తీవ్ర మనస్థాపం చెంది ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి బాదితున్ని కురబలకోట 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ప్రథమ చికిత్సల అనంతరం అందించారు. ఆరోగ్యం కుదుటపడకపోవడంతో పరిస్థితి మరింతగా విషమంగా ఉందని డాక్టర్లు తెలపగా వెంటనే కతిరుపతి రుయాకు తరలించారు. అక్కడ రవి మంగళవారం ఉదయం మృతి చెందాడు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు ఇచ్చేందుకు
# పోటీ పడ్డ వందలాది భాధితులు.. కలెక్టరేట్ జనంతో కిటకిట

**నంద్యాల త్రీ టౌన్ సి ఐ కంబగిరి రాముడు గట్టి బందోబస్తూ మధ్య ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాధితుల దరఖాస్తుల స్వీకరణ**

**నంద్యాల డౌన్ జనవరి 28 సూర్య న్యూస్** ఎంపీ శబరమ్మా మా వినతులు తీసుకొని అధికారుల ద్వారా పరిష్కారం చూపించు అంటూ మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ కు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది భాధితులు వినతి పత్రాలతో తరలిరావడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం కిటకిటలాడింది. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు ఇచ్చేందుకు భాధితులు పోటీ పడడంతో తీవ్ర వత్తిడి కావడంతో



పరిస్థితిని గమనించిన నంద్యాల త్రీ టౌన్ సి ఐ కంబగిరి రాముడు పోలీస్ బందోబస్తూ మధ్య ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాధితుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు అందించారు. ఆత్మకూరు మండలం ముష్టపల్లె, సిద్దపల్లె, పెద్ద అనంతపురం గ్రామస్థులు కర్నూలు - గుంటూరు జాతీయ రహదారి నిర్మాణం వల్ల మా గ్రామాలకు ప్రస్తుతం ఉన్న రహదారి మూసుకుపోతుందని, మండల కేంద్రం ఆత్మకూరుకు వచ్చేందుకు అదనంగా మూడు కిలోమీటర్లు దూరం చుట్టూ తిరిగి వెళ్లి, రావాల్చి వస్తుందని నేషనల్ హై వే అధికారుల ద్వారా మా గ్రామాల సమస్యకు పరిష్కారం చూపాలని, నంద్యాల మండలం అయ్యాలూరిమెట్ట వద్ద 167 %ఖ% జాతీయ రహదారి నిర్మాణంలో ఇల్లు, స్థలాలు జీవనధారం కోల్పోతు న్నామని, ముళ్ల చెట్లతో ఉన్న చక్కెర ఫ్యాక్టరీ భూములకు గజం రూ. 5000 వేలు, 40 ఏళు ్లగా నివాసం ఉన్న మా పక్కా ఇళ్లకు గజం రూ. 1500 లు ఇవ్వడం అన్యాయం అని మాకు పరిహారం పెంచి ఇప్పించాలని అయ్యలూరు మెట్ట భాదిత మహిళలు ఎంపీ శబరి కి వినతి పత్రం అందించారు. నేతాజీ సుభాస్ చంద్రబోస్ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు డి పి మస్తాన్ వలి ఆధ్వర్యంలో దివ్యాంగులు జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ వారు అర్హులైన వికలాంగులకు బ్యాటరీ సైకిల్లు, వినికిడి మిషన్లు, చేతి కర్రలు, సెల్ ఫోన్లు, ల్యాఫ్ ట్యాప్ లు తదితర ప్రభుత్వం అందించేవి ఇవ్వడం లేదని వాటిని ఇప్పించి దివ్యాంగులకు మనో దైర్యం కల్పించాలని ఎంపీ శబరి కి వినతి పత్రం అందించారు. ఇలా గ్రామ సమస్యలు, వ్యక్తిగత, ప్రభుత్వం నుంచి రావాల్చిన నిధుల బకాయి తదితరు సమస్యలు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి వినతి పత్రాల రూపంలో భాధితులు అందించారు. మీ అందరికి అధికారుల ద్వారా దశల వారిగా పరిష్కారం చూపుతానని ఎంపీ శబరి భరోసా ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వంలోని అభివృద్ధి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**బుక్కరాయసముద్రం జనవరి 28 సూర్య న్యూస్** మండలంలోని కొరపాడు గ్రామంలో సిసి రోడ్డు శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ సందర్భంగా





ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం లో గుంతలు రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అదేవిధంగా 2024 ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఐదు నెలల కాలంలో వేల కోట్ల రూపాయలతో సిసి రోడ్లను ఏర్పాట్లు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డి, ఎంపీపీ దాసరి సునీత , మండల కన్వీనర్ అశోక్, ఎస్ నారాయణ స్వామి , లక్ష్మీనారాయణ, కేసన్న, హనుమంత్ రెడ్డి, రవీంద్ర, ఓబుళపతి , బుల్లె నారాయణస్వామి , అమ్మవారిపేట సుధాకర్ మరియు ఎమ్మార్వో పుణ్యవతి , ఎంపీడీవో సల్మాన్ రాజ్ ,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాయుద్ధ నౌక గద్దర్ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి**

**డిమాండ్ చేస్తున్నా యూత్ కాంగ్రెస్**

**మణుగూరు జనవరి 28 సూర్య న్యూస్:** ప్రజా గాయకుడు గద్దర్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు మండల కేంద్రంలోని డాక్టర్




బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో యూత్ కాంగ్రెస్ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ ఆదేశాల మేరకు మంగళవారం కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం తరుణ్ రెడ్డి మాట్లాడుతూ... తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ప్రజా యుద్ధనౌక గద్దర్ ని అమిత్ షా చెప్పులు మోసే బండి సంజయ్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవాచేశారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి బండి సంజయ్ నీ క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేసి తెలంగాణ నుండి ప్రతిపాదించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ కి పద్మశ్రీ అవార్డును ప్రకటించాలని యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాసమల్ల నాగరాజు , నియోజకవర్గ కార్యదర్శి లక్ష్మీ ప్రగతి మణుగూరు, బూర్గంపాడు మండలాల అధ్యక్షులు సతీష్ , హరీష్ యాదవ్ ఉపాధ్యక్షులు కన్నెపలి శివ , లిఖిత్ , ప్రవళిక, అశ్వాపురం మండల ఉపాధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్ ,పినపాక మండల ఉపాధ్యక్షుడు సింహాద్రి హనుమంతు , కరుణ్ రెడీ , అజిత్, సాదిక్, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15 నాటికి అన్ని గ్రామాల్లోనూ చెత్త నుండి సంపద కేంద్రాలు వినియోగానికి రావాలి

**పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ**


**పెదపూడి జనవరి 28సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పెదపూడి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆధ్వర్యంలో వీడియో



కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఈ ఓ ఆర్ డి మేడపాటి సత్యనారాయణ రెడ్డి ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ గంగాధర్ అన్ని పంచాయతీల నుండి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హాజరయ్యారు ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కమిషనర్ కృష్ణ తేజ ఉత్తర్వులు ప్రకారం ప్రతి గ్రామంలోనూ ఫిబ్రవరి 15 నాటికి గ్రామాల్లో ఉన్న అన్ని చెత్త నుండి సంపద కేంద్రాలు వినియోగానికి రావాలని అలా రాని యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే మార్చి 15వ తేదీ నాటికి ప్రతి ఇంటి నుండి వేస్ట్ కలెక్ట్ చేసి సంపద కేంద్రానికి తరలించాలని క్లాప్ మిత్రలును నియమించుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారని ఆయన అన్నారు అలాగే పనికి ఆహార పథకం నుండి ప్రతి ఇంట్లోనూ కూడా తయారవుతున్న కిచెన్ వేస్ట్ అదే ఇంట్లో గోతులో కిచెన్ వేస్ట్ ద్వారా వర్మి కంపోస్టు తయారు చేయడానికి ఆ తయారైన కంపోస్టును స్థలం ఉన్న వారికిమార్పు చేసి కూరగాయలు ప్రకృతి సిద్ధంగా పండించి వాడుకొనుటకు తగిన ఏర్పాట్లు చేయాలని డ్రైనేజీ లో ఉండే బ్లాక్ వాటర్ పంటపొలాల్లోకి వెళ్లకుండా ఏ మంచి నీటి కాలువలోను కలువకుండా వీధి చివర కమ్యూనల్ సోప్ పెట్టి నిర్మించి అందులోకి డ్రైనేజీ వాటర్ ని నింపి ఫిల్టరైజేషన్ ద్వారా భూగర్భ జలాలను పెంపొందించే దిశగా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన అన్నారని ఈ ఓ ఆర్ డి తెలిపారు.

# మానవత్వం పరిమళించింది..

**కుక్కకు కట్టు కట్టిన మెకానిక్ షాదిక్ .... సాధిక్ కు అభినందించిన పలువురు**





**ఎమ్మిగనూర్ జనవరి 28 సూర్య న్యూస్ :** అనారోగ్యంతో బాధపడు తున్న మూగ జంతువుల ను చూస్తే కొందరు చలించిపోతారు. కొంద రు మానవత్వం చూపి స్తూ వాటికి వైద్యం కూ డా అందిస్తారు. మాన వత్వం పరిమళించింది.. కుక్క కు కట్టు కట్టిన ఎమ్మిగనూర్ పట్టణానికి చెందిన బైక్ మెకానిక్ షాదిక్ కుక్క కు చికిత్స అందించారు. గత రెండు రోజులుగా కుక్క కాలు ఇరిగి ఇబ్బందిపడుతున్న మోగ జంతువు చూసి చాలించారు . అక్కడ ఉన్నవారు మెకానిక్ షాది క్ అభినందించారు.

# ఎన్నికల హామీలు అమలు చేయలేని కూటమి ప్రభుత్వం

**తెదేపా/ జనసేన/ బిజెపి రాజీనామా చేసి ప్రజల తీర్పు కోరాలి**

**కాకినాడ బ్యూరో జనవరి 28సూర్య న్యూస్** ఏపి కి రూ.9.75లక్షల కోట్ల అప్పులున్న విషయం కూటమి ప్రభుత్వానికి (తెదేపా జనసేన బిజెపి పార్టీల ఎమ్మెల్యే ఎంపి లకు) గత సార్వత్రిక ఎన్నికలకు ముందు తెలియని విషయం కాదని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ఎన్నికలకు ముందు రాబోయే అయిదేళ్ళ కాలానికి పదిలక్షల కోట్ల విలువజేసే పలుపథకాల హామీలు ఇచ్చి వాటిని ఇప్పుడు నెరవేర్చలేమని చేతులు ఎత్తేయడం దగాకోరుతనంగా వుందని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయలేని కూటమి ప్రభుత్వం రాజీనామా చేసి ప్రజల తీర్పు కోరడం గౌరవప్రదంగా వుంటుందన్నారు. గడచిన 8నెలల కాలంగా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు వంద నుండి నూట ఏభై శాతం పెరిగాయన్నారు. కరెంటు చార్జీల భారాలు ఎక్కువయ్యా యన్నారు. డి ఎస్ సి నిర్వహణ అరుంధతి నక్షత్రంగా వుందన్నారు. సచివాలయం వాలంటీర్లు రెండు లక్షల ఏభై వేల మంది రోడ్డున పడ్డారన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసిన లక్షా ఇరవై ఐదు వేల మంది నిరుద్యోగులయ్యారన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు కాంట్రాక్ట్ బేస్ ఉద్యోగులకు నెలల తరబడి బకాయిలతో



జీతాలు అందడం లేదన్నారు. ఆశా వర్కర్లకు అంగన్ వాడీలకు మిడ్ డే మీల్స్ కార్మికుల హామీలు నెరవేర్చడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సిపీసి జీపీసి సమీక్ష లేకుండా ఐ ఆర్, పి ఆర్ సి, డి ఎ బకాయిలు చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలు ఆగిపోవడం వలన మధ్యతరగతి సామాన్యులకు విద్య వైద్యం ఆర్థిక సహాయం ఉపాధి కరువయ్యిందన్నారు. స్కూల్ ఫీజులు చెల్లించలేని ఇబ్బందు ల్లో పేరెంట్స్ తల్లడిల్లు తున్నారన్నారు. వైద్య విద్యను ప్రయివేటు పరం చేయడం వలన సామాన్యులకు వైద్య విద్య సీట్లు దక్కడం లేదన్నారు. నగరాలు పట్టణాల్లో ఇంటి పన్నుల భారం మరింత ఎక్కువయ్యిందన్నారు. మార్కెట్ విభజనతో భూమి ధర రిజిస్ట్రేషన్ రేట్లు భారీగా పెంచడం వలన భారం ఎక్కువ కానుందన్నారు. రోజుకు మూడు సార్లు చెత్తలు తరలించే పనులు జరగడం లేదన్నారు. రోడ్లుడ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి గుళ్ళల్లో అరచేతి ప్రసాదం చందంగా వుందన్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజలకు కొనుగోలు శక్తి పూర్తిగా తగ్గిపోయిందన్నారు. మద్యందుకాణాల వద్ద ఓపెన్ బార్ తరహాగా విచ్చలవిడిగా తాగిస్తు న్నారన్నారు. పేకాట క్లబ్ లు గుండాటలు జూదాలు కోడి పందాలు వంటివి వీలున్న చోట నిత్యం జరిగే క్రీడలుగా తయారు కాబడ్డాయన్నారు. బెనిఫిట్ షో లు పేరిట పేదల డబ్బును దోచిపెడుతున్నారన్నారు. పి4 ప్రణాళిక పేరిట విజన్ 2047 డ్రోన్ కెమెరాల తెర చూపిస్తూ పబ్బం గడుపుతున్న ఎపి ప్రభుత్వ తీరు వలన దావోస్ పర్యటనలో ప్రపంచ పారిశ్రామిక వేత్తలు సైతం ఎటువంటి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రాలేదన్నారు. 5ఎత్తి పోతల పథకాలతో నిర్మిస్తున్న అమరావతి ప్రపంచ స్థాయిలో 8వ వింతగా సంపూర్ణఅప్పుల రాజధానిగా నిలిచి పోవడం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ చేయమన్న ప్రభుత్వ ప్రకటన లేకుండా ప్యాకేజీ డొల్ల వలన ఎటువంటి భరోసా లేదన్నారు. పోలవరం నిర్వాసితుల వెతలు తీర్చని పనుల వలన అరచేతి వైకుంఠంగా ప్రకటనలకే పరిమితం అవుతున్నదన్నారు. ఒక పక్క డబ్బులు లేవంటూనే ప్రపంచ బ్యాంకు ఆసియా బ్యాంకు హడ్కో రుణాలు తేవడం నిస్సిగ్గుగా వుందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా వున్న కూటమి పార్టీలు తెదేపా జనసేన గ్రాంట్లు తీసుకువచ్చే ధోరణి ప్రత్యేక హోదా సాధించే ప్రగతి లేకపోవడం వలన ప్రజల్లో ఎన్నికల నాటి అభిమానం పూర్తిగా కోల్పోయిందన్నారు. ప్రకటించిన ఎన్నికల హామీలు అమలు చేయకుంటే వేసవి ఎండల నుండి అన్ని వర్గాల ప్రజలు నిరుద్యోగులు రైతులు కార్మికులు ఉద్యోగులు శ్రామికులు మహిళలు పేదలు ముఖ్యంగా మధ్య తరగతి వర్గాలు రోడ్డెక్కి నిరసించే సునామీ ప్రవాహం తప్పదన్నారు.

# మండల కో ఆప్షన్ నెంబర్ ఆకస్మిక మృతి ఆల్ మస్తాన్

**నందలూరు జనవరి 28 సూర్య న్యూస్ :** పటాన్ సబీర్ ఖాన్ ( హాల్ మస్తాన్) ఆకస్మికంగా స్వర్గీయస్తులైనారు రేపు ఆయన స్వగ్రామైన నందలూరునందు అంతక్రియలుజరుగునని రాజంపేట మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్ తెలిపినారు. ఆయన తెలుగుదేశం పార్టీకి వినలేని కృషి చేసినాడు అని మన నందలూరు నందు మైనార్టీలో ఒక గొప్ప నాయకుడిని కోల్పోయినమని ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఉన్నారు.

# పోలకల్ గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి

**సి.బెళగల్ జనవరి 27 సూర్య న్యూస్ :** మండలంలోని పోలకల్ గ్రామం నందు మంగళవారం మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ గారు పొలం



పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగినది .ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్ నందు సాగు చేసిన పంటలకు 100% రైతులు వేలిముద్రలు ఈకేవైసీని చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వము ఖరీఫ్ సీజన్లో సాగు చేసినటువంటి కంది పంటకు మద్దతు ధర 7550/- రూపాయల మద్దతు ద్వారా కందులు కొనుగోలు చేస్తుంది అని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. కందులలో 12 తేమ శాతం ఉండాలని, కందులు ప్రభుత్వమునకు అమ్మదలుచుకునేవారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు, విఏఎలు,భరత్, ఆఫ్రీన్, ఏంపీఈఓ వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ

**కృష్ణా బ్యూరో జనవరి 28సూర్య న్యూస్ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.సాధారణ తనిఖీల్లో



భాగంగా కలెక్టరేట్ లోని ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. గోదాముకు సీసీ టీవీ కెమెరాలతో చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలిం చారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందజేయడం జరుగుతుందన్నారు. తనిఖీలో ఎలక్షన్ డిటి యం.వి.శ్యామ్ నాథ్, కోఆర్డినేషన్ సెక్షన్ డిటి వై. లక్ష్మీనారాయణ ఉన్నారు.

# ర్యాలీ కేశవ స్వామికి లక్ష రూపాయలు విరాళం


**స్వామివారిని దర్శించుకున్న పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్**

**ఆత్రేయపురం జనవరి 28 సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ జగన్మోహిని స్వామికి భక్తుల అందజేశారు.ప్రముఖ









పుణ్యక్షేత్రం ప్రపంచంలోనే అద్భుత ఆలయం ముందు పురుసురూపం వెనకాల స్త్రీ రూపం కలిగి ఎప్పుడు నిత్యం కాల మధ్య నుండి నీరు ప్రవహిస్తూ స్వయంభుగా జగన్మోహి అవతారంతో విష్ణుమూర్తి వెలిశారు. ఈ ఆలయం ఎదుటే జగన్మోహిని అవతారంలో ఉన్న విష్ణుమూర్తి వెంట పడిన పరమశివుడు మోహిని కాదు విష్ణుమూర్తి అని తెలియడంతో ఆ జగన్మోహిని అవతారంలో ఉన్న ఎదుటి శివుడు శివలింగంగా మారిపోయాడు. ఈ శివలింగం చుట్టూ ఎంత అభిషేకం చేసిన అక్కడే ఇంక్కిపోవడం భక్తులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అటువంటి ఆలయాలను దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్ముతూ ఉంటారు. అలాగే పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, స్వామి వారిని దర్శించుకొన్నారు. ఆలయ ఈవో ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం, చరిత్రలతో సత్కరించారు.ఇలా దర్శించుకున్న భక్తులలో,హైదరాబాద్ కు చెందిన దండాల రమేష్ రాధారాణి దంపతులు స్వామి వారిని దర్శించుకుని అన్నదాన పథకమునకు రూ.1,00,000, ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, అసిస్టెంట్ శ్రీను దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు.

# ప్రతి అంగన్వాడి కేంద్రంలో కరివేపాకు, మునగ మొక్కలు నాటాలి - ఏఈఓ

**మణుగూరు జనవరి 28 సూర్య న్యూస్:** ప్రతి అంగన్వాడి కేంద్రంలో కరివేపాకు, మునగ మొక్కలను నాటాలని మణుగూరు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి లక్ష్మణరావు తెలిపారు.



మంగళవారం గుట్టమల్లారంలోని రైతు వేదిక లో అంగన్వాడీ టీచర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఇప్పటికే ప్రతి గ్రామ పంచాయితీలోని అర ఎకరం విస్తీర్ణం లో రైతులతో మునగ మొక్కలు నాటించే కార్యక్రమం గురించి మనకు తెలిసిందేనన్నారు. ప్రస్తుతం పొలం లోనే కాకుండా అవి ప్రభుత్వ కార్యాల యాలలో కూడా ఉండేలాగా ముందడుగు వేస్తున్నారన్నారు. మునగాకు, కరివేపాకులతో చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. వాటిని కూరలో ఉపయోగించడం వలన శరీరం దృఢంగా తయారవుతుందన్నారు. ఈ మొక్కలు గ్రామపంచాయితీ నర్సరీ నందు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయలక్ష్మి , వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి హారిక, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు ,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న 19 వార్డు ఇంచార్జ్ షేక్ కమల్ భాష

**19 వార్డులో స్పీడ్ బ్రేకర్ ను సొంత నిధులతో వేయించిన షేక్ కమాల్ బాషా**

**నంద్యాల జనవరి 28 సూర్య న్యూస్ :** పట్టణం లోని 19 వార్డు వీధుల్లో చాలా రోజుల నుండి స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని వార్డు ప్రజలు విజ్ఞప్తి మేరకు స్పీడ్ బ్రేకర్ లేక అతివేగంతో వాహనదారులు ఆక్సిడెంట్లు అవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు 19 వ వార్డు ఇంచార్జ్ షేక్ కమల్ భాష వార్డు వీధుల్లో స్పీడ్ బ్రేకర్స్ సొంత నిధులతో ఏర్పాటు చేయించారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజం మీద బాధ్యత నిర్వహించాలని ఎవరికివారు బిజీ






లైఫ్ లో ఉండి సమాజాన్ని పట్టించుకునే నాధుడే లేడు ఎవరు ఏమైపోతున్న నాకెందుకులే అనే ఆలోచన గానీ సమాజానికి సేవ చేయాలని ప్రతి ఒక్కరికి ఉండాలి. నంద్యాల పట్టణ మున్సిపల్ అధికారులకి మా యొక్క విన్నపం ఏమిటంటే స్పీడ్ ని కంట్రోల్ చేయడానికి కొత్తగా వేసిన స్పీడ్ బ్రేకర్ వల్ల వాహనదారులు తెలియక అనేక ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి దయచేసి ఇలాంటి వేసినప్పుడు ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరగవని మా ఆలోచన అలాగే వార్డులో ఉన్న విద్యుత్ లైట్లు కూడా సరిగ్గా పని చేయకపోవడం వల్ల రాత్రి వేళలో వాహనదారులు వార్డ్ ప్రజలు మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు దయచేసి మా విన్నపాన్ని మన్నించి తగిన మరమ్మతులు చేయవలసిందిగా కోరుకుంటున్నామన్నరు.

సూర్య
బుధవారం 29 జనవరి, 2025


# శ్రీనివాసరెడ్డి సేవలు అభినందనీయం

**అనపర్తి 28 జనవరి సూర్య న్యూస్:** విద్యార్థి దశలోని పాత్రికేయ వృత్తి చేపట్టి మూడు దశాబ్దాలు పైగా సత్తి శ్రీనివాస రెడ్డి (ప్రభ శ్రీను) సేవలు అందించడం అభినందనీయమని అనపర్తి అయ్యప్ప స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ తేతలి త్రినాథ్ రెడ్డి ప్రశంసించారు. ఐజేయు నాయకులు సత్తి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం గొలుగూరి బాపిరాజు విద్యా సంస్థ క్రీడా మైదానంలో జిబిఆర్ వాకర్స్ క్లబ్. యోగా క్లబ్. ఆధ్వర్యంలో శ్రీనివాస రెడ్డికి జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి పాత్రికేయ వృత్తి తో పాటు ఆధ్యాత్మిక సామాజిక సేవా రంగాల్లో అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని వర్తక సంఘ అధ్యక్షులు వెంకటరామారెడ్డి అన్నారు. కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం కన్వీనర్ గాఅనపర్తి రైల్వే ప్రయాణికుల సంఘం ఉపాధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా సాలువ కప్పి పుష్పమాలవేసి కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. తేతల రామిరెడ్డి మంగయ్య మ్మ మహిళా వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాస రెడ్డిని వృద్ధులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఎం. ఎన్. ఆర్ విద్యాసంస్థల అధినేత మల్లిడి అనంతరెడ్డి. ఓం శక్తి సత్సంగ్ ప్రతినిధి సత్తి రామారెడ్డి. రామకృష్ణ సేవాసమితి కార్యదర్శి లెఫ్ట్ శ్రీను. అనపర్తి వర్తక సంఘం అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి. ఎస్. వి. ఆర్ వ్యాపార సంస్థల అధినేత నారాయణరెడ్డి. వ్యాపార ప్రముఖులు కర్రీ సత్తిబాబు. పావని దొర. కొవ్వూరి బంగారు రెడ్డి. కొంకుదురు బుజ్జి. తిరగాటి శివ. ఎన్.ఎస్.ఆర్ రాజా. కొవ్వూరి అచ్యుత్ రెడ్డి. పేపర్ మిల్లు బుజ్జి. హెచ్ఎం పులగం వెంకటరెడ్డి. జిబిఆర్ వాకర్స్. యోగ. టెన్నిస్. షటిల్ క్లబ్ సభ్యులు పాల్గొని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం

**ఆలమూరు జనవరి 28సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని జొన్నాడ గ్రామంలో మంగళవారం మండల అధ్యక్షులు నాగిరెడ్డి స్వామి అధ్యక్షతన కొవ్వూరి సీతారామ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా బిజెపి కొత్తపేట నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ పాల్గొన్నారు. ముందుగా వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, రాజ్యాంగం రచించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రతీ వ్యక్తి ఆయనను ఆదర్శంగా తీసుకుని రాజ్యాంగానికి కల్పించిన హక్కులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు చింతలపూడి శ్రీనివాస్, కట్టా ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు గంగిరెడ్డి,సత్యనారాయణ రెడ్డి,గంటా మనోహర్ దాస్, తదితరులు పాల్గొన్నారు.



### పోలీస్ స్టేషన్ ఆవరణలో...

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**పులివెందుల జనవరి28 సూర్య న్యూస్:** పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం పురుగుల మందు తాగి రెడ్డి బోయిన గంగాధర్ అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల మేరకు మండల పరిధిలోని మొట్నూతలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి బోయిన గంగాధర్ (30)అదే గ్రామానికి చెందిన గడ్డం గంగాధర్ భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ఈ విషయమై పెద్దమనుషుల వద్ద పంచాయతీ కూడా జరిగిందని. కానీ రెడ్డి బోయిన గంగాధర్ ఈమధ్య గడ్డం గంగాధర భార్యను తనతో గడపాలంటూ వేధింపులకు గురి చేసేవాడని ఈనెల 23వ తేదీ బైక్ పై వస్తున్న గడ్డం గంగాధర్ ను తలపై కట్టెతో బలంగా కొట్టి రెడ్డి బోయిన గంగాధర్ గాయపరిచాడని సీఐ నరసింహులు తెలిపారు. గడ్డం గంగాధర్ ఫిర్యాదు మేరకు రెడ్డి బోయిన గంగాధర్ పై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టామని తప్పించుకు తిరుగుతున్న రెడ్డి బోయిన గంగాధర్ మంగళవారం మధ్యాహ్నం హఠాత్తుగా పోలీస్ స్టేషన్ ఆవరణలోకి వచ్చి పురుగుల మందు సేవించాడని అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది ఆటోలో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగిందని. పరిస్థితి విషమించడంతో వైద్యులు కడప రిమ్స్ కు తరలించమని తెలుపుతుండగానే మృతి చెందాడని తెలిపారు.



### డిఎస్పీకు అభినందనలు తెలిపిన

## ఏరియా హాస్పిటల్ డాక్టర్లు

**కావలి జనవరి 28 సూర్య న్యూస్** కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ మరియు వారి సిబ్బంది మంగళవారం డిఎస్పీ శ్రీధర్ కు ప్రశంసాపత్రం, మొక్కను ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయవాణి మాట్లాడుతూ కావలి ప్రభుత్వ హాస్పిటల్లో రక్త నిలువలు తక్కువగాఉన్నందున పోలీస్ అమరవీరుల దినోత్సవం నాడు డిఎస్పీ శ్రీధర్ బ్లడ్ వారియర్స్ టీమ్ వారి సహకారంతో తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ద్వారా హాస్పిటల్ కు 75యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కు తమవంతు సహకారాన్ని అందించిన డిఎస్పీ కి గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఈరోజు ప్రశంసాపత్రాన్ని అలాగే ఒక మొక్కను హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ పద్మావతి, ఆర్.ఎమ్.ఓ. డాక్టర్ ప్రమీల,బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయవాణి. డాక్టర్ ప్రణీత్ మరియు బ్లడ్ వారియర్స్ టీమ్ నిర్వాహకులు వినయ్ కుమార్, మొహమ్మద్ అబ్దుల్ అలీం తో కలిసి ఇవ్వడం జరిగిందాన్నారు. డిఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ పోలీసులు ప్రజలపై అంకితభావంతో పనిచేస్తారని అందులో భాగంగా ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల దినోత్సవం రోజు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి అవసమైన వారికి తమ రక్తంతో ప్రాణాలు కాపాడుతారన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో కూడా బ్లడ్ బ్యాంక్ ఉన్నదని తెలిసి వారికి మా వంతు సహకారాన్ని అందించడం జరిగిందని తెలిపారు.




# ఎల్లకాలం ఒకేలా ఉండదు ప్రభుత్వం

### సహాయం చేసిన మనిషిని మరచిపోకూడదు...మిమ్మల్ని కార్పొరేటర్‌గా గెలిపించినందుకా... కూల్చేశారు

### నుడా చైర్మన్ శ్రీనివాసులురెడ్డిపై ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ద్వాజం

**నెల్లూరు జనవరి 28 సూర్య న్యూస్..** మునిసిపల్ అధికారులు అక్రమ కట్టడం అంటూ నిట్టనిలువునా కూల్చి వేసిన వై సి పి నాయకుడు బాలకృష్ణారెడ్డి ఇంటి ని మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి తో కలిసి నియోజకవర్గ ఇంచార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించరు.. టిడిపి చేసిన దౌర్జన్యకాండ కు వ్యతిరేకంగా నిరసన తెలియజేసి పార్టీ అండగా ఉంటుందని బాలకృష్ణ రెడ్డి కి భరోసా కల్పించారు. అనంతరం మాట్లాడుతూ టీడీపీ నేతలను హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై దాడులు ధమనకాండ నిర్వహిస్తుందని అన్నారు. అందుకు పరాకాష్టగా బాలకృష్ణ రెడ్డి ఇంటిని దౌర్జన్యంగా కూల్చి వేశారని పేర్కొన్నారు. ఇష్ట రీతిలో వ్యవహరిస్తూ .. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్ల ను మంత్రి నారాయణ, శ్రీనివాసులు రెడ్డి లు కూల్చివేస్తామంటే.. ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఇది మా జాగీరు అన్న రీతిలో వ్యవహరిస్తే.. కూటమి నేతలకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి నారాయణ కు నెల్లూరు ప్రజలు 70 వేలకు పైగా మెజారిటీ ఇచ్చి గెలిపించింది.. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడానికా అని ప్రశ్నించారు. ఈరోజు మంత్రి నారాయణ నెల్లూరు నగరంలో సామాన్యులనే కాదు, వైద్యులను కూడా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. పొగతోటలోని డాక్టర్లకు సంబంధించిన హాస్పిటల్ నేమ్ బోర్డులను తొలగిస్తూ, వారి కట్టడాలను కూల్చి వేస్తూ.. మరికొందరి కట్టడాలను కూల్చివేస్తామంటూ బెదిరింపులకు దిగుతూ డాక్టర్లను మంత్రి నారాయణ భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. నెల్లూరులో పేద మధ్యతరగతి వారి ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేస్తూ.. మంత్రి నారాయణ నెల్లూరు ను సర్వ నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా చిన్నచిన్న ఇళ్లను కూడా..మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ టేపులతో కొలిపించి మరి పన్నులు వేస్తూ. ప్రజలను పీడించుకుని తింటున్నాడని దుయ్యబట్టారు. పన్నులు కట్టలేని స్థితిలో ఉన్న పేద వారిపై.. జులుం ప్రదర్శిస్తూ వారి ఇంటి కరెంట్ కనెక్షన్, మంచినీటి కనెక్షన్ లు కట్ చేసి నారాయణ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే కాదు ప్రజలు ఎవరిపైనైనా.. తెలుగుదేశం పార్టీ చేస్తున్న.. అక్రమాలను ముందుగా తెలియజేస్తే వారికి పార్టీ అండగా ఉండడమే కాకుండా.. వారి పక్షాన నిలబడి న్యాయపోరాటం చేస్తామని తెలియజేశారు. ప్రత్యేకంగా ఈరోజు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు నగర నియోజకవర్గానికి విచ్చేసి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత బాలకృష్ణ రెడ్డి కుటుంబానికి అండగా నిలబడినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.








### రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా

## రైజింగ్ రాజశేఖర్

**పామిడి జనవరి 28 సూర్య న్యూస్** రాష్ట్రంలో విజయవాడ వేదికగా సంఘాల సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాజ్యసభ ఎంపీ కృష్ణయ్య ఈ సమావేశంలో బీసీ సంఘాల నూతన కార్యవర్గం జరిగింది నూతన కార్య వర్గంలొ అనంతపురం జిల్లా పామిడి మండలం కొండాపురం గ్రామానికి చెందిన రాజశేఖర్ ను ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా మరియు విద్యార్థి సంఘం రాష్ట్ర ఇన్చార్జిగా నియమించారు అనంతరం బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంఘాల కొరకు బీసీ కులస్తుల కోసం ఒక చిన్న కృషి చేయడమే గాక నాకు బాధ్యత అప్ప చెప్పినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## రంగంపేట ప్రొహిబిషవన్ మరియు ఎక్సైజ్ స్టేషను నందు ఆకస్మిక తనిఖీలు

**రంగంపేట జనవరి 28 సూర్య న్యూస్:** అనపర్తి నియోజకవర్గం రంగంపేట మండలం రంగంపేట రంగంపేట ప్రొహిబిషవన్ మరియు ఎక్సైజ్ స్టేషను నందు నిశాంత్ ఐఏఎస్, కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, అమరావతి వారు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ముందుగా కమీషనర్ కి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధారాణి పుష్పగుచ్చం తో ఆహ్వానం పలికారు అనంతరం కార్యాలయం నందు రికార్డుల పరిశీలించి నేరములను నియంత్రించుటకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగంపేట ప్రొహిబిషవన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయం నందు రికార్డులను పనితీరును పరిశీలించడం జరిగిందని నాటు సారా వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న మద్యం ఏ విధంగా నియంత్రించాలి అనే వాటిపై సూచనలు కూడా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగంపేట ప్రొహిబిషవన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





### పంజాబ్ కేసరి లాలా లజపతి రాయ్

## జయంతి వేడుకలు

**తాళ్ళపూడి జనవరి 28 సూర్య న్యూస్ :** భారత స్వాతంత్ర్య సమర యోధుడు, రచయిత, రాజకీయ నాయకుడు లాలా లజపతి రాయ్ జయంతి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో మంగళవారం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది రాయ్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు ప్రధానోపాధ్యాయులు రాయ్ గురించి వివరించారు లాలా లజపతి రాయ్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకరు రాయ్ లాల్– బాల్– పాల్ త్రయంలో ఒకడు ఈయన 28 జనవరి 1865న అగర్వాల్ జైన్ కుటుంబంలో మున్షీ రాధా కృష్ణ గులాబ్ దేవి దంపతులకు లూథియానా జిల్లాలో ధుడికే అనే గ్రామంలో జన్మించారు లాహోర్ లో చదువుతున్నప్పుడు స్వామి దయానంద సరస్వతి హిందూ సంస్కరణ వాద ఉద్యమం ద్వారా ప్రభావితం అయ్యాడు లాహోర్ లో న్యాయ విద్య చదివేటప్పుడు లాలా హన్స్ రాజ్, పండిట్ గురు దత్ వంటి దేశ భక్తులు, ఇతర స్వాతంత్ర్య సమర యోధులతో పరిచయాలు పెంచుకున్నాడు లాహోర్ లో సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా సైమన్ గోబాక్ అనే నినాదాన్ని ఇచ్చాడు నిరసన కారులు నల్లజెండాలతో ప్రదర్శన చేశారు పోలీసులు లాఠీ చార్జ్ చేశారు లాహోర్ లోని పోలీస్ సూపరింటెండెంట్ జేమ్స్ ఎ స్కూట్ రాయ్ పై వ్యక్తిగతంగా దాడి చేశాడు. రాయ్ తీవ్రంగా గాయపడ్డాడు రాయ్ ప్రజలనుద్దేశించి ఈరోజు నాపై పడిన దెబ్బలు భారత దేశంలో బ్రిటిష్ పాలన శవ పేటికకు చివరి మేకులు అవుతాయని ప్రకటించాడు రాయ్ గాయాల నుండి కోలుకోక మరణించాడు అని చెప్పారు రాయ్ గొప్ప దేశభక్తుడు భారతీయులుఈయనకు పంజాబ్ కేసరి అనే బిరుదు నిచ్చారు రాయ్ నుండి అందరూ దేశభక్తిని స్ఫూర్తిగా పొందాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయా కుమారి, మ. భో కార్మికురాలు వరలక్ష్మి ఉన్నారు.






# జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### ఫిబ్రవరి 10వ తేది నుండి 20వ తేది వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, మార్చి 01వ తేది నుండి 20వ తేది ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు జనవరి 28 సూర్య న్యూస్** ఫిబ్రవరి 10వ తేది వరకు 20వ తేది వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు, మార్చి 1వ తేది నుండి 20వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 10వ తేది నుండి 20వ తేది వరకు జరగనున్నాయని, 91 పరీక్షా కేంద్రాల్లో 15194 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు..ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1వ తేది నుండి మార్చి 20వ తేది వరకు 69 సెంటర్ల లో 45,325 (మొదటి సంవత్సరం 23,098, రెండవ సంవత్సరం 22227) మంది విద్యార్థులు హాజరు అవుతున్నారన్నారు..ఈ పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రశ్నా పత్రాల భద్రతకు ఆర్మ్డ్ గార్డ్స్ ఏర్పాటు తో పాటు పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.. ఫ్లయింగ్ స్క్వాడ్స్ నియామకం చేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రశ్నా పత్రాలు స్టోరేజ్ పాయింట్ నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్లే వరకు పోలీసు ఎస్కార్ట్ ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ తో పాటు పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ప్రతి ఎగ్జామినేషన్ హాల్ లో త్రాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు.. పరీక్ష కేంద్రాల్లో సరిపడా లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల వద్ద పరిశుభ్రత ఉండేలా మున్సిపల్ కమీషనర్, డిపిఓ చర్యలు తీసుకోవాలన్నారు..ఫస్ట్ ఎయిడ్ కిట్స్, అవసరమైన మందులు ఏర్పాటు చేయాలని డీఎంఎచ్ వో ను ఆదేశించారు..పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్ఓను ఆదేశించారు. 8 పరీక్ష కేంద్రాల వద్ద బస్సు సౌకర్యం అవసరం ఉందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ బికె.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, డిఎస్పీ బాబుప్రసాద్, ఆర్ఐఓ గురవయ్య శెట్టి, డివిఓ పరమేశ్వర్ రెడ్డి, పరీక్షల స్పెషల్ ఆఫీసర్ లాలప్ప, ఎస్ఎస్ఏ పిఓ శ్రీనివాసులు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఎస్ఎస్ఈ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రభుషణం విద్యుత్, వైద్య, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# వెలుగుబంధ లో పశువుల పాక అగ్ని ప్రమాదం





**తూర్పుగోదావరి /రాజానగరం జనవరి 28 సూర్య న్యూస్:** పాత వెలుగుబంధ గ్రామానికి చెందిన పెద్దిశెట్టి సూరిబాబు పశువుల పాకలో అర్ధరాత్రి సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పెద్దిశెట్టి సూరిబాబు కి చెందిన రెండు గేదెలల్లో ఒక గేదె పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల దంపతులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సూరిబాబు ని పరామర్శించి మేమంతా అండగా ఉంటామని అధైర్యపడొద్దని మనోధైర్యం చెప్పడంజరిగింది. అనంతరం వైద్యుల బృందం పశువులకి వైద్యం చేయడం జరిగింది. అనంతరం ఆ కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రబి సీజన్లో వేసిన పంటలను...
# ఈ కైవైసి చేసుకోవాలి:ఏఓ శివ శంకర్

**హాలహర్వి జనవరి 28 సూర్య న్యూస్ :** రబీ సీజన్లో వేసిన పంటలను రైతులు ఈకైవెసి చేసుకోవాలిని ఏఓ శివ శంకర అన్నారు. మంగళవారం హాలహర్వి మండలం విరుపాపురం,బిలేహాళ్ గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల నమోదు ఈకేవైసీ తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. మొక్కజొన్న,శనగ పంటలను సందర్శించి రైతులకు వ్యవసాయ సలహాలు సూచనలు చేశారు. ఖరీఫ్ సీజన్లో వేసిన కంది పంటను ప్రభుత్వం మార్క్ఫెడ్ మరియు నాఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుంది మద్దతు ధర 7550/-క్వింటాకు కంది పంట వేసిన రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి విఏఏలు వెంకటలక్ష్మి, రాజేంద్ర పాల్గొన్నారు.



# హత్యా రాజకీయాలు చేసేది వైసిపి పార్టీనే
## : తెదేపా టౌన్ ప్రెసిడెంట్ పి.మస్తాన్

**దేవనకొండ జనవరి 28సూర్య న్యూస్** హత్యా రాజకీయాలు చేసేది వైసిపి పార్టీనే తెదేపా టౌన్ ప్రెసిడెంట్ పి.మస్తాన్ విలేకరుల సమావేశంలో వారు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలూరు మండల పరిధిలోని అరికెర గ్రామములో ఫీల్డ్ అసిస్టెంట్ హత్యకు టిడిపి నాయకులు ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వీరభద్ర గౌడ కుమారుడు గిరి మల్లేష్ గౌడ ప్రోత్సహించారని కొందరు స్వార్థ నాయకులు వైసీపీ పార్టీ నాయకులు ప్రచారం కొనసాగించడం మాట్లాడడం సబబు కాదని టిడిపి పార్టీ ఎప్పుడు హత్య రాజకీయాలను ప్రోత్సహించలేదని హత్య రాజకీయాలను ప్రోత్సహించే వారిని సహించే ప్రసక్తే లేదని వారిని కఠినంగా చట్టపరంగా శిక్షిస్తామని వీరభద్ర గౌడ కుటుంబము ముద్ద బసన్న గౌడ ఎప్పుడు హత్య రాజకీయాలను ప్రోత్సహించలేదని పదిమందికి అన్నం పెట్టి ఆదరించిన కుటుంబం అని అటువంటి కుటుంబం పైన రాజకీయ కుట్రతో బురదల్లి గౌరవ ప్రతిష్టలను భంగం వాటిల్లే విధంగా ఎదుగుదలను జీర్ణించుకోలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని టిడిపి నాయకులు ముక్తకంఠంతో ఖండించారు ఈ కార్యక్రమం కార్యకర్తలు సీనియర్ నాయకులు సర్పంచ్ భర్త యం .బండ్లయ్య పి. మస్తాన్, ఎ. అజీమ్, పీ. మోదీన్, కే వలి. కే రవి, పి కాశీం, బి రాముడు ,కే కృష్ణ, బి చెన్నయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఘనంగా గోగులమ్మ అమ్మవారిసంబరం



**పెదపూడి జనవరి 28 సూర్య న్యూస్:** మండలంలో గొల్లల మామిడాడలో సంత మార్కెట్ వద్ద గోగులమ్మ అమ్మవారి సంబరం ఘనంగా జరిగింది. ఈ సంబరంలోతీన్మార్ డప్పులు,గరగ నృత్యాలుఆకర్షంగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ద్వారంపూడి వెంకటరెడ్డి (చింతపండు)సబ్బెళ్ళ గంగిరెడ్డి,జి ఎన్ రెడ్డి,మేడపాటి హరి నారాయణ రెడ్డి,మురమళ్ళ వెంకటరమణ,కాకి సత్యనారాయణ, మేడపాటి వరప్రసాద్ రెడ్డి,జుత్తుక సూరికుమారి,ద్వారంపూడి,కొవ్వూరి,కడిమి వంశస్థులు భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారనిఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ సుధాకర్,ఆలయ కమిటీ చైర్మన్ కడిమి వీర వెంకట మురళీకృష్ణతెలిపారు.

# కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు
## ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కు ఆహ్వానం

**కృష్ణా బ్యూరో జనవరి 28సూర్య న్యూస్ :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి జీవో విడుదల చేస్తూ శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాన్ని జనవరి 31వ తేదీన పెనుగొండ గ్రామం శ్రీ వాసవి క్షేత్రంలో నిర్వహిస్తుండడం ఆర్య వైశ్యులు ఎంతో హర్షించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కు ఆహ్వానం జనవరి 31 శుక్రవారం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు, శ్రీ వాసవి హెూమం ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ని పట్టణ ఆర్యవైశ్య సంస్థలకు చెందిన పలువురు ప్రతినిధులు ఆహ్వానించినట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా తెలియజేశారు. పెడన పట్టణ, మండల, పరిసర ప్రాంత ఆర్యవైశ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డా. కొల్లూరి విజ్ఞప్తి చేశారు.



## గణతంత్ర వేడుకల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా పాల్గొన్న విద్యార్థిని
# అభినందనలు తెలిపిన ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి

**ఆలూరు (రూరల్) జనవరి 28 సూర్య న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా పరేడ్ క్యాంపులో హెూళగుంద మండలానికి చెందిన సర్లీన్ పాల్గొనడం ఆలూరు నియోజకవర్గానికి ఎంతో ప్రఖ్యాతి తీసుకోవచ్చినట్లని, విద్యార్థిని సర్లిన్ను ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బి.విరుపాక్షి విద్యార్థిని కలిసి ఆమెకు శాలువా తో మర్యాదపూర్వకంగా సన్మానించారు. అలాగే మునుముందు మరెన్నో పేరు ప్రఖ్యాతలు తెచ్చే కార్యక్రమాలలో విద్యార్థిని సర్లిన్ భాగస్వామ్యం కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థిని తల్లిదండ్రులను సైతం కృతజ్ఞతలు తెలిపారు





# జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

**గన్నవరం జనవరి 28 సూర్య న్యూస్.** బాపులపాడు మండలంలో ని కానుమోలు గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాల శౌరి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కలిసి ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ముందుగా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరి. దివంగత వంగవీటి మోహన రంగ విగ్రహానికి పూలమాలు చేసి నివాళులు అర్పించారు. అనంతరం జనసేన పార్టీ జెండా దిమ్మను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమాన నాయకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.




## ఫిబ్రవరి 1న కొవ్వూరులో...
# సీఎం చంద్రబాబు పర్యటన

**కొవ్వూరు జనవరి 28 సూర్య న్యూస్ :** జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు ఫిబ్రవరి 1వ తేదీన జిల్లాలోని కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామానికి సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించనున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా చంద్రబాబే పాల్గొని పెన్షన్ అందించనున్నారు అనంతరం దొమ్మేరు గ్రామంలో సీఎం రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్నారు కనుక ఈ కార్యక్రమానికి వేలాదిగా కొవ్వూరు అసెంబ్లీ పరిదిలోని నాయకులు , కార్యకర్తలు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయాలని దొమ్మేరు టిడిపి కూటమి నాయకులు తెలిపారు ఈ సందర్భంగా దీనిలో భాగంగా హెలిపాడ్, రచ్చబండ జరిగే ప్రాంతాలను కలెక్టర్ ప్రశాంతి, జిల్లా ఎస్పీ కిషోర్, మరియు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు ఈ ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించి దీనిపై రూట్ మ్యాప్ ఖరారు కావలసి ఉందని అధికారులు తెలిపారు .

## రైతుబంధు కొనసాగిస్తే ఆయననెవరూ దేకరని
# రేవంత్‌రెడ్డి భయం:మాజీమంత్రి కేటీఆర్

**మిర్యాలగూడ టౌన్ జనవరి 29 సూర్య న్యూస్ :** నల్గొండ జిల్లా గడియారం సెంటర్ లో రైతు మహా ధర్నా సభలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్.వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తే ఆయనను ఎవరూ దేకరని,ఆ పథకాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ పేరే నిలబడుతదనే భయం సీఎం రేవంత్ రెడ్డి లో ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. అందుకే రైతుబంధు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఇప్పుడు స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల కోసం రేవంత్ మళ్లీ రైతుభరోసా నాటకం ఆడుతున్నాడని, ఎన్నికలు అయిపోంగనే రైతుబంధు మళ్లీ బందేనని ఆయన విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను జనం నిలదీయాలని పిలుపునిచ్చారు. 'ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అన్ని పంటలకు క్వింటల్‌కు రూ.500 బోనస్ ఇస్తమన్నడు. మరె ఎవరికన్నా బోనస్ పైసలు పడ్డయా..? ఇప్పుడు మాట మార్చి సన్నవడ్లు పండిస్తెనే బోనస్ ఇస్తం అంటున్నరు. ఇగ వ్యవసాయ మంత్రి అయితే సన్నవడ్లకు బోనస్ ఇచ్చుడు బాగుంది, రైతు భరోసా అక్కెరే లేదని రైతులే చెప్తున్నరు అంటున్నడు. ఇప్పుడు ఎన్నికలు ఉన్నయ్ కాబట్టి రైతుభరోసా ఇస్తం అని నాటకమాడుతున్నరు. ఈ నాటకాలను మీరు గమనించాలె. ఎన్నికలు అయిపోంగనే రైతు భరోసా కూడా బందైతది' అని కేటీఆర్ హెచ్చరించారు. 'ఇప్పుడు ఆరోగ్య శ్రీ అంటే వైఎస్ఆర్ యాదికొస్తరు. రైతుబంధు అంటే కేసీఆర్ గుర్తుకొస్తరు. అందుకే రైతుబంధు ఇస్తే కేసీఆర్‌కే పేరు వస్తదని, ఆయనను ఎవరూ దేకరని రేవంత్‌రెడ్డి భయపడుతున్నడు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని మీరు ఇక్కడ గమనించాలె. కేసీఆర్ పేరు మోగొద్దంటే రైతుబంధు ఇయ్యొద్దు అన్నది రేవంత్ అభిప్రాయం. రైతుభరోసా పేరుతో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం.. ఇప్పుడు రైతులకు ఒక్కో ఎకరానికి రూ.17,500 బాకీ ఉన్నడు. కాంగ్రెసోళ్లు ఇప్పుడు మళ్లా ఓట్లు అడగడానికి వస్తరు. అప్పుడు ఈ బాకీ డబ్బులు అడుగుండ్రి. రుణమాఫీ ఏమైందని అడుగుండ్రి. ఏమైంది బోనస్ అని అడుగుండ్రి. ఆరుగ్యారంటీలు ఏమైనయని నిలదీయుండ్రి' అని కేటీఆర్ నల్లగొండ రైతులను కోరారు.



## టెన్త్‌లో వంద శాతం...
# ఫలితాలు సాధించాలి
## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సత్యసాయి బ్యూరో జనవరి 28 సూర్య న్యూస్** కార్పొరేట్ కు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రమందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల సన్నద్ధతతో పాటు అన్ని సబ్జెక్టుల్లోనూ పాఠాలు రివిజన్ ప్రారంభమైందా..? అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే నెల రోజుల ఎంతో కీలకమని, విద్యార్థుల విద్యా ప్రగతిపై అధ్యాపకులకు ఇప్పటికే ఒక అవగాహన కలిగి ఉంటారని, సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షల పేరుతో మానసిక ఒత్తిడికి గురి చేయొద్దన్నారు. టెన్త్ లో వంద శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది కృషి చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్లు, హాస్టళ్ల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన అన్ని రకాల బకాయిలు చెల్లించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉద్యోగులతో సైతం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆశయ సాధనలో భాగంగా రాబోయే టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఎంజేపీ ఉద్యోగులకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. అంతుకుముందు మంత్రి సవితను ఎంజేపీ ఉద్యోగ సంఘ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ల




## కడకుదురు రాజమండ్రి ఆర్టీసీ బస్సు కనబడుటలేదు
# ఎక్కడుందో కొంచెం చెప్పండి... ఆర్టీసీ డిఎం

**బిక్కవోలు జనవరి28 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కడకుదురు గ్రామం నుండి తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సిటీకి వెళ్లడానికి పూర్వకాలం నుండి ఒక ఆర్టీసీ బస్సు తిరుగుతూ ఉండేది ఏ ప్రభుత్వం వచ్చినా ఎన్ని కష్టాలు వచ్చినా ఆ బస్సు మాత్రం ఎప్పుడు తిరుగుతూ అనపర్తి నియోజకవర్గం లోని రెండు మండలాల మీదుగా రాజమండ్రి ప్రయాణించే ప్రయాణికులకు అనుకూలంగా ఉండేది అయితే గత కొద్ది కాలంగా ఈ బస్సు రావడంలేదని స్థానికులు వాపోతున్నారు రాజమండ్రి వెళ్లడానికి సామాన్య ప్రజలకు ముఖ్యంగా బట్టల వ్యాపారస్తులకు ఈ బస్సు చాలా అనుకూలంగా ఉండేదని అయితే ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ఈ బస్సును ఆపివేయడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి బస్సు ఏమైంది చెప్పండి డి ఎ గారు అంటూ స్థానికులు అడుగుతున్నారు కనుక సంబంధిత అధికారులు ఇప్పటికైనా రాజమండ్రి కడకుదురు సర్వీసును పునఃప్రారంభించాలని లేని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని స్థానికులు తెలిపారు.




# అభినందనలతో ఘనంగా సత్కారం
## జనసేన మండల ఇన్చార్జి రూపేష్

**చిన్న గొట్టిగల్లు జనవరి 28 సూర్య న్యూస్ :** చిన్న గొట్టిగల్లు మండల తాసిల్దార్ జనార్ధన్ రాజును జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు నుండి ఉత్తమ సేవ పత్రం అందుకున్న సందర్భంగా చిన్నగొట్టిగల్లు మండల జనసేన పార్టీ ఇన్చార్జి అధ్యక్షుడు రూపేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులుకార్యకర్తలు కలసిమంగళవారం తాసిల్దార్ జనార్దన్ రాజునుఘనంగా శాలవతో కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రైతుల భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంప మురళి రెడ్డప్ప రామకృష్ణ వినోద్ రాజశేఖర్ నరేష్ బావజాన్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతు మహాదర్నాకు హాజరై ప్రసంగించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ టౌన్ జనవరి 29 సూర్య న్యూస్ :** నల్లగొండ జిల్లా కేంద్రం గడియారం సెంటర్ నందు బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యములో నిర్వహించిన రైతు మహా దర్నాకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చరని రేవంత్ రెడ్డి పూర్తిగా పాలనలో వైఫల్యం చెందారని తెలిపారు. వాళ్ళ పార్టీకి చెందిన నేతలే కెసిఆర్ పాలన బాగుందని చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





సూర్య

బుధవారం 29 జనవరి, 2025

### మాల్యవంతం అనంత మెగా మెడికల్ క్యాంపు

# విజయవంతం

**అనంత జిల్లాలోని ప్రముఖ డాక్టర్లు హాజరు**

**గోనుగుంట్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**బత్తలపల్లి :-** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల అనంతరెడ్డి వర్ధంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గోనుగుంట విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనంత మెగా మెడికల్ క్యాంపు విజయ వంతంగా ముగిసింది. మంగళవా రం మండలంలోని మాల్యవంతం గ్రామంలోని గోనుగుంట్ల విజయ కుమార్ ఇంటి ఆవరణలో అనంత పురం జిల్లాలోని ప్రముఖ వైద్యులచే అనంత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉదయం నుండి సాయంకాలం వరకు ఉచిత క్యాంపుకు విచ్చేసిన వారికి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ క్యాంపులో విష జ్వరాలు మొదలుకొని మానసిక సమస్యలు, ఆస్మా, కీళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్, గుండె జబ్బులు, నరాలు, చిన్నపిల్లల సమస్యలు, చర్మ వ్యాధులు, దంత చికిత్సలు, గర్భిణీ స్త్రీలకు జిల్లాలోని ప్రముఖ వైద్యులు జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కే కొండయ్య, కార్డియాలజిస్ట్, జి.ప్రదీప్ క్రిష్ణ, సైకియాట్రీస్ట్ డాక్టర్ ఉన్నం శశాంక్, చర్మ వ్యాధుల నిపుణులు చల్లా నీలిమ, కంటివైద్యనిపుణులు శివప్రకాష్ రావు, దంతవైద్య నిపుణులు వెంకటరామిరెడ్డి, ఎముకల వైద్య నిపుణులు ఎం.దివాకర్, గర్భిణీ స్త్రీల నిపుణురాలు చిట్టా శ్రీలక్ష్మి, సత్యం సిటీ స్కాన్ ఎండి జొన్న సత్యనారాయణ, చిన్న పిల్లల వైద్య నిపుణులు భాస్కర్ నాయక్, షుగర్ వ్యాధి నిపుణులు ఉదయ్ కుమార్ తదితరులు హాజరై చికిత్సలు అందించారు. ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేసి రోగులు ఏ జబ్బులకు ఏ డాక్టర్ దగ్గరికి వెళ్లి చికిత్సలు పొందాలో ఆయా డాక్టర్ల వద్దకు తీసుకువెళ్లి చికిత్సలు పొందేలా చూశారు. ఈ మెడికల్ క్యాంపులో వర్ధంతికి హాజరైన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు కూడా చికిత్సలు పొందారు. ప్రముఖ వైద్యులను గ్రామానికే రప్పించి పలు వ్యాధులకు చికిత్సలు అందించడం పట్ల క్యాంప్ నిర్వాహకులు గోనుగుంట్ల విజయకుమార్ కుటుంబ సభ్యులను, ప్రముఖ వైద్యులను చికిత్సలు పొందడానికి విచ్చేసిన వారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కార్పొరేట్ వైద్యశాలల్లో తమ విధులను వదులుకొని మెడికల్ క్యాంపుకు హాజరైన ప్రముఖ వైద్యులందరినీ గోనుగుంట్ల విజయకుమార్ దంపతులు అభినందిస్తూ, సన్మానిస్తూ, మెమెంటోలను అందజేశారు.






### ఆయుధాల నైపుణ్యాలను

# పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

**పుట్టపర్తి :** అధికారులు ,ఏ ఆర్ సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ రత్న సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 17 నుండి ప్రారంభమైన ఈ మొబలైజేషన్ కార్యక్రమం ఫిబ్రవరి 3 వరకు కొనసాగుతుందని. జిల్లా ఆర్మ్డ్ ఆధ్వర్యంలో బుక్కప ట్నం మండలం లోని చంద్రాయునిపల్లి సమీపంలోని గుట్ట ప్రాంతంలోని పోలీస్ ఫైరింగ్ మైదానంలో జరుగుతున్న ఏ.ఆర్ పోలీసుల ఫైరింగ్ ప్రాక్టీస్ ను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొబలైజేషన్ లో భాగంగా వార్షిక ఫైరింగ్ లో పాల్గొన్న సిబ్బందికి వృత్తి నైపుణ్యం అంశాలపై తెలియజేయడమే కాక ఎస్ ఎల్ ఆర్ ,ఏ కె 47, పిస్టల్ ను ఎలా ఉపయోగించాలో అన్న వాటిపై మెళకువలు వివరించారు. అదేవిధంగా అనుకొని సంఘటనలు జరిగినప్పుడు అల్లరి మూకలను చెదరగొట్టే సమయంలో ఉపయోగించే గ్యాస్ గన్ స్టెన్ గన్స్ ను ఎలా వినియోగించాలో అన్న వాటిపై ఎస్పీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, అర్ ఐ లు మహేష్ ,వలి , ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐలు ప్రదీప్ సింగ్, వీరన్న, ప్రసాద్ , సిబ్బంది పాల్గొన్నారు.



### తల్లిదండ్రులు పిల్లల పట్ల...

# సానుకూల దృక్పథం కలిగి ఉండాలి

**పుట్టపర్తి :** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ సమితి, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య సమావేశ భవనంలో వివిధ మండలాల నుండి హాజరైన తల్లిదండ్రులతో పాజిటివ్ పేరెంటింగ్ ఎలా ఉండాలనే అంశంపై కార్య శాల నిర్వహించడమైనది. ఈ కార్య శాలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్ మాట్లాడుతూ నేడు తల్లిదండ్రులు వారి వారి పని వత్తిడి వలన పిల్లలతో గడపడం లేదని ఇలా అయితే పిల్లలు ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు దూరమై వంటరితనంతో ఉండవలసి వస్తుందని ఇది మంచి పరిణామం కాదని తెలిపారు. పిల్లల పట్ల సానుకూలంగా స్పందించి వారి సమస్యలు గురించి వాకబు చేసి వారితో పాటు జీవిస్తే పిల్లలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. తల్లిదండ్రులు ఎంత బిజీగా ఉన్న తగిన సమయం పిల్లల కోసం వెచ్చించి వారి ఆలనాపాలనా బాధ్యతలు చేపట్టిన తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా ఉంటారని తెలిపారు తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లల సమస్యలు విని స్పందించడం,వారికి వచ్చే ఆపదలు గురించి నివారణ చర్యలు చేపట్టడం,ఎప్పటికప్పుడు పిల్లలను పర్యవేక్షణ చేయడం,పిల్లల కోసం గురువుగా ఉండటంతో పాటు ప్రతి పేరెంట్ రోల్ మాడల్ గా ఉంటే పిల్లలతో ఏ సమస్య తలెత్తకుండా చూడవచ్చని తెలిపారు. అనంతరం సీఐఎఫ్ కొండప్ప మాట్లాడుతూ ఏ తల్లిదండ్రులు పిల్లల కోసం కాకుండా పిల్లలతోటి జీవిస్తారో అలాంటి కుటుంబంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటిలో తల్లి కోపంగా ఉన్నప్పుడు తండ్రి అండగా తండ్రి కోపంగా ఉన్నప్పుడు తల్లి అండగా ఉంటే అలాంటి పిల్లలు తల్లిదండ్రుల పట్ల ప్రేమ అనురాగాలు కలిగి ఉంటారని తెలిపారు.అదే విధంగా పిల్లలు మొబైల్ నందు ఏమి చేస్తున్నారు అనేది నిత్యం పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ డిపియం లలిత, ఏరియా కోఆర్డినేటర్ పద్మావతి డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




### మత్స్య శాఖ ఆధ్వర్యంలో పిఎంఎంఎస్‌వై పథకం కింద

# చేప పిల్లలు విడుదల

**గన్నవరం జనవరి 28 సూర్య న్యూస్**

మత్స్యశాఖ ఆధ్వర్యంలో పి ఎం ఎం ఎస్ వై పథకం కింద గన్నవరం మండలం, చిక్కవరం గ్రామంలోని బ్రహ్మ లింగయ్య చెరువులో ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. మత్స్యకారులకు ఆర్థిక చేయూత, జీవనోపాధి లక్ష్యంగా చేప పిల్లల విడుదల కార్యక్రమం చేపడుతున్నామ న్నారు. గన్నవరం నియోజకవర్గానికి వరంగా ఉండాల్సిన బ్రహ్మలింగ చెరువు అక్రమార్కులకు వరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వంలో పూడికతీత పేరుతో మట్టిని అమ్ముకున్నారని ఆరోపించారు. బ్రహ్మలింగం చెరువు అంశం పై విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతుందని చెప్పారు. మట్టి ఎంత మేర తవ్వారో, ఎంత అవినీతికి పాల్పడ్డారో విజిలెన్స్ ఎంక్వయిరీ లో తేలుతుందన్నారు. ఊరు కు సంబంధించిన చెరువులు కబ్జాకు గురవుతున్నాయని, చెరువులను కాపాడుకునేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



### వెలుగుబంధ లో పశువుల పాక

# అగ్ని ప్రమాదం

**తూర్పుగోదావరి /రాజానగరం జనవరి 28 సూర్య న్యూస్:** పాత వెలుగుబంధ గ్రామానికి చెందిన పెద్దిశెట్టి సూరిబాబు పశువుల పాకలో అర్ధరాత్రి సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పెద్దిశెట్టి సూరిబాబు కి చెందిన రెండు గేదెలల్లో ఒక గేదె పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల దంపతులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సూరిబాబు ని పరామర్శించి మేమంతా అండగా ఉంటామని అధైర్యపడొద్దని మనోధైర్యం చెప్పడంజరిగింది. అనంతరం వైద్యుల బృందం పశువులకి వైద్యం చేయడం జరిగింది. అనంతరం ఆ కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి

# ఢిల్లీ ఎన్నికల ప్రచారం





**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 28 సూర్య న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచా రంలో ఆంధ్రప్రదేశ్ బిజెపి అ ధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొ న్నారు. సుల్తాన్ పురిలో బిజెపి అభ్యర్థి కరణ్ సింగ్ కర్మ కు మద్దతుగా వివిధ ప్రాంతాల్లో ఓటర్లను స్వయంగా కలుస్తూ కమలం గుర్తుకి ఓటువేసి, బిజెపిని ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఢిల్లీ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ ఎంపీ పురందేశ్వరి ప్రచారం చేసారు. ఎపి బిజెపి ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రం నుండి మాజీ ఎంపీ నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పలుచోట్ల పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛాలు అందజేశారు.పలువురు గ్రూప్ ఫోటోలు దిగారు. 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీ ఎన్నికలకు ఈనెల 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ప్రచారం జోరందుకుంది. కాగా ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

### సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక

# క్యాలెండర్ ఆవిష్కరణ

**యాడికి జనవరి 28 సూర్య న్యూస్:** మండలంలోని పాత పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ప్రభుత్వ నేత్ర వైద్యుడు మధుసూదన్ రాజు సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక 2025





క్యాలెండర్ ను మంగళవారం ఆవిష్కరించడం జరిగింది. అలాగే కోన రోడ్డులోని శ్రీ వివేకానంద హై స్కూల్ హెడ్ మిస్ట్రెస్ శైలజ కూడా సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది.

### భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా

# సత్తి వెంకటరెడ్డికి ఘన సత్కారం

**తూర్పుగోదావరి /గోకవరం జనవరి 28 సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన గోకవరం మండలం భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డిని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, పార్టీ శ్రేణులు పూలమాలతో శాలు వలు కప్పి ఘనంగా సత్కరిం చారు. మంగళవారం రాత్రి గోకవరం తంటికొండ రోడ్డులోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సత్తి వెంకట్ రెడ్డికి సన్మాన కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన గోకవరం వ్యక్తి అయిన సత్తి వెంకట్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమితులు కావడం గొప్ప విషయమన్నారు. బీజేపీ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు లభిస్తుందని, ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం, మట్టా మంగరాజు, సత్తి వెంకటరెడ్డిలే కారణమన్నారు. వారు కొన్ని సంవత్సరాల నుంచి పార్టీనే నమ్ముకుని, పార్టీ అభివృద్ధికి అనేక సేవలు అందించారన్నారు. అనంతరం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర, దేశవ్యాప్తంగా గోకవరం పేరు మారు మోగడానికి కారణం కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఆయన చేరికతో బీజేపీ పార్టీ మరింత బలోపేతం అయిందన్నారు. అనంతరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ నా పైన నమ్మకంతో నాకు ఇచ్చిన పదవి పట్ల శ్రద్ధతో పనిచేసి, పార్టీ అభివృద్ధి కృషి చేస్తానన్నారు.. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, బత్తుల నానాజీ, రాయపాటి గోవింద్, ఉంగరాల ఆది విష్ణు, సబ్బేళ్ళ వెంకట రామిరెడ్డి, మందపాటి సతీష్, పిల్ల సత్యనారాయణ, ముప్పిటి నాగేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







### దారిదోపిడీ చేస్తూ మోటార్ సైకిళ్ల ను అపహరించే

# ముగ్గురు వ్యక్తులను రిమాండ్

**బొమ్మూరు సిఐ కాశీ విశ్వనాథ్**

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 28సూర్య న్యూస్:** దారిదోపిడీ చేస్తూ మోటార్ సైకిళ్ల ను అపహరించే ముగ్గురు వ్యక్తులను బొమ్మూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



బొమ్మూరు ఇన్స్పెక్టర్ ఇచ్చిన వివరాలు ప్రకారం మంగళవారం ఉదయం రాజమహేంద్రవరం రూరల్ లాలాచెరువు హౌసింగ్ బోర్డు సమీపంలో మోటార్ సైకిల్ ను దొంగతనం చేసే తోట శివ, షేక్ బషీర్, కాపు అరుణ్ సాయికుమార్ లను బొమ్మూరు పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడ్డ ముగ్గురు ముద్దాయిలు పాత నేరస్థులు అని పోలీసులు తెలిపారు. ముద్దాయిల నుండి 6 సుజుకి యాక్సెస్, ఒక ఎఫ్జెడ్ఎస్, ఒక బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ లు తెలిపారు. ముద్దాయిల నుండి 8 లక్షల పదివేలు విలువచేసే ఎనిమిది మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బొమ్మూరు పోలీసులు ముద్దాయిలని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచామని ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ప్యాపిలి జనవరి 28 సూర్య న్యూస్ :** ప్యాపిలి మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామ సమీపాన 44వ నెంబర్ జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి బోల్తా పడటంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం జిల్లా కదిరి పట్టణానికి చెందిన శ్రీలత కార్తీక్ దంపతులు కారులో హైదరాబాద్ నుండి కదిరి బయలుదేరారు. పోదొడ్డి గ్రామ సమీపంలో కారు అదుపుతప్పి బోల్తాపడటంతో శ్రీలత( 38) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. భర్తకు స్వల్ప గాయాలు కాగా రెండేళ్ల చిన్నారి సురక్షితంగా బయటపడింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



